RNI No.TELTEL/2005/16755
# ప్రజాబలం
PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక
Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 13 ఆగస్ట్ 2025 బుధవారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:62

# అతి భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి - సీఎం రేవంత్ రెడ్డి

రాబోయే 3 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు

విద్యుత్ పునఃరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరిగేలా కార్యాచరణ

24ఐ7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి

కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 9398684240 ఏర్పాటు

ఆకస్మిక వరదల సమయంలో ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలికాప్టర్లో సిద్ధం చేసుకోవాలి

అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 9398684240 ఏర్పాటు

వరద పరిస్థితుల ఆధారంగా విద్యాసంస్థలకు సెలవు మంజూరు పై నిర్ణయం

భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం





**రాజన్న సిరిసిల్ల జిల్లా ఆగస్టు-12 (ప్రజాబలం ప్రతినిధి)**అతి భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని , రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యల పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాన్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సిరిసిల్ల ఎస్పీ గీతే మహేష్ తో కలిసి పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రాంతంలో అధికంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇంచార్జి మంత్రి వర్యులు రెవెన్యూ, పోలీసు, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలని అన్నారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్. ఎఫ్ బృందాలను సిద్ధం చేయాలని, ఆకస్మిక వరదల సమయంలో ప్రజల ప్రాణాల రక్షణకు ఏర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలికాప్టర్లు సిద్ధం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. గత సంవత్సరం ఖమ్మంలో మనకు ఎదురైన ఇబ్బందులు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం ఆహారం ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఖమ్మం ,రామగుండం, కరీంనగర్, వరంగల్ వంటి కార్పొరేషన్ ప్రాంతాలలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం ప్రత్యేక అధికారులను నియమించి 24ఐ7 మానిటరింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. కార్పొరేషన్ ప్రాంతాలలో ముందుగానే అవసరమైన బృందాలను సిద్ధంగా పెట్టుకోవాలని అన్నారు. వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో , వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఐటీ సంస్థలతో మాట్లాడి వీలైనంత వరకు వర్క్ ఫ్రం హోం జారీ చేసేలా చూడాలని, రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకొని విద్యా సంస్థలతో చర్చించి సంబంధిత శాఖ అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎం తెలిపారు. హైడ్రా,జిహెచ్ఎంసి ,మెట్రో వాటర్ సర్వీస్ శాఖల మధ్య సమన్వయం ఉండేలా చూడాలని అన్నారు. ఫ్లై ఓవర్ పై నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, పంప్ ల ద్వారా నీటిని డ్రైనేజి కు తరలించాలని సీఎం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణించే పశు వులకు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయకపోవడం వల్ల సహాయం చేయలేకపోతున్నామని, పోలీసు అధికారులకు సమాచారం అందించి వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు. వరదల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అన్నారు.ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనల పై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. భారీ వరదల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులు దెబ్బతినకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న భారీ నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద సాధ్యమైన మేర విద్యుత్ ఉత్పత్తి చేయాలని అన్నారు. భారీ నీటిపారుదల ప్రాజెక్టులను నింపుకోవాలని, వస్తున్న వరదను అంచనా వేస్తూ అవసరమైన మేర నీరు దిగువకు విడుదల చేయాలని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, గ్రామాలలో భారీ వర్షాల వల్ల చెరువులు తెగి పోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సరఫరా చేయక పోయినప్పటికీ బఫర్ స్టాక్ తో రైతులకు సర్దుబాటు చేశామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియాను రైతులకు సరిపడా సకాలంలో సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.

యూరియా అక్రమ రవాణా జరక్కుండా జిల్లాలలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి చర్యలు చేపట్టాలని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మూసి నది ఉధృతంగా పాడుతూనే నేపథ్యంలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వరదలు అనే పద్యంలో కనెక్టివిటీ దెబ్బ తినకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జిల్లాలో వరదల నియంత్రణ పై టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిలీఫ్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. భారీ వర్షాలు వచ్చిన తర్వాత పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, భారత వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాబోయే మూడు రోజులలో 24 జిల్లాల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎస్ ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్ శాఖ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సిఎస్ ఆదేశించారు.రాష్ట్రంలో ఒకేసారి కుంభవృష్టి వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు వరదలు వచ్చే అవకాశం ఉందని, తక్కువ సమయంలో ఎక్కువ వరద రానున్న నేపథ్యంలో సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యంత్రాంగం సిద్ధం కావాలని అన్నారు. సమావేశానంతరం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 9398684240 ఏర్పాటు చేసి పోలీస్ రెవెన్యూ ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు 24/7 అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు ప్రభుత్వ అధికారులు,ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలనీ పేర్కొన్నారు.

## నాగార్జున సాగర్‌కు పోటెత్తిన వరద.. 18 గేట్లు ఎత్తివేత



నల్లగొండ ఆగష్టు 12 : భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో కృష్ణా నదికి వరద పోటెత్తింది. జూరాల నుంచి మొదలుకుంటే నాగార్జున సాగర్ వరకు కృష్ణా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. భారీ వరదకు నాగార్జున సాగర్ నిండు కుండలా మారింది. దీంతో అధికారులు ప్రాజెక్టు 18 గేట్లు 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 589.50 అడుగులుగా ఉంది. సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటినిల్వ 310.55 టీఎంసీలుగా ఉంది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో 1,86,624 క్యూసెక్కులుగా ఉంది.

# పార్లమెంట్ లో కాంగ్రెస్ ఎంపీల వినూత్న ప్రదర్శన



మింతాదేవి బొమ్మతో కూడిన టీ షర్టు ధరించి ప్రదర్శన చేసిన కాంగ్రెస్ ఎంపీలు
మింతాదేవి మొట్టమొదటి ఓటరుగా నమోదు చేసుకున్న మహిళ
ఆమె వయసు 124 సంవత్సరాలు
124 నాట్ అవుట్ అన్న నినాదాన్ని టీ షర్ట్ పై రాసుకుని ఎంపీల ప్రదర్శన
ఎన్నికల కమిషన్ తప్పిదాలను వెలికి తీసేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా ప్రదర్శన
<u>**చామల కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ ఎంపీ**</u>



రాజ్యాంగబద్ధంగా ,పారదర్శకంగా కేంద్ర ఎన్నికల కమిషన్ బిజెపి ఏజెంట్ లా వ్యవహరిస్తుంది
బీహార్ లో 124 ఏళ్ల తప్పుడు వయసుతో మింటా దేవికి ఓటు హక్కు కల్పించారు
ఎలా ఓటు నమోదు చేసుకుందో తెలీదు
గత ఎన్నికల్లో 400 స్థానాలలో గెలవలేకపోయారు కాబట్టి ఎన్నికల కమిషన్ ద్వారా బీజేపీ తప్పిదాలకు పాల్పడుతోంది.
రాజ్యాంగాన్ని అందించిన కాంగ్రెస్ ను నిందిస్తున్నారు
రాజ్యాంగాన్ని కాపాడుకునే దమ్ము ధైర్యం మాకుంది
ప్రతి నియోజకవర్గంలో ఓట్ల చోరీ అంశంపై నిరసన తెలుపుతాం
హైదరాబాద్ లో షేర్ లింగంపల్లి లాంటి ప్రాంతాల్లోఓటర్ల జాబితాలో అవకతవకలున్నాయి
పార్లమెంట్ సమావేశాల్లో మా గొంతు నొక్కే ప్రయత్నంచేశారు.మాపోరాటంఇక్కడితో ఆగదుగెలవడానికితక్కువ అవకాశం ఉన్న ప్రాంతాల్లోఓటర్లజాబితాలోఅవకతవకలు పాల్పడుతున్నారు బీహార్,పశ్చిమ బెంగాల్, అస్సాంలో గెలవడానికిఎలక్షన్‌కమిషన్‌నుబిజెపి వాడుకుంటుంది
ఓటర్ల అవకతవకలపై పార్లమెంట్ మకర ద్వారం వద్దే కాదు అన్ని నియోజకవర్గాల్లో నిరసన చేస్తాం
దీనిపై ప్రజల్లోకి వెళ్లి వారిని చైతన్యవంతం చేస్తాం
మోడీ ప్రజల చేత 100% ఎన్నుకోబడి ప్రధాని కాలేదు మేనేజ్మెంట్ చేసి ప్రధాని అయ్యాడు
ఏపీ సీఎం చంద్రబాబు, బీహార్ సీఎం నితీష్ కుమార్ ని ప్రలోభాలకు గురిచేసి మోడీ ప్రధాని అయ్యాడు

# 24 నుంచి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రెండో విడత జనహిత పాదయాత్ర..



ఈ 24వ తేదీన తిరిగి టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు చేపట్టిన జన హిత పాదయాత్ర రెండో విడత ప్రారంభం కానుంది..
24వ తేదీ చొప్పదండి నియోజక వర్గంలో సాయంత్రం 5 గంటలకు జనహిత పాదయాత్ర...
25వ తేదీ ఉదయం 7 నుంచి 9 గంటల వరకు శ్రమదానం..
10.30 గంటల నుంచి కరీంనగర్ జిల్లా కార్యకర్తల సమ్మేళనం..
25వ తేదీ సాయంత్రం 5 గంటలకు వర్ధన్నపేట నియోజకవర్గంలో జనహిత పాదయాత్ర...
26వ తేదీ ఉదయం 7 నుంచి 9 గంటల వరకు శ్రమదానం..
10.30 గంటలకు వరంగల్ జిల్లా కార్యకర్తల సమ్మేళనం..
26వ తేదీ సాయంత్రం 6 గంటలకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం.. టీపీసీసీ

ప్రజాబలం

13 ఆగస్ట్ 2025 బుధవారం

# జాతీయ గీతం

# జనగణమన

భారతదేశ జాతీయగీతం 'జనగణమన' గీతాన్ని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే జనగణమనకు ఆ స్వరాన్ని కట్టింది ఒక ఐరిష్ జాతీయురాలని... దానికి వేదికైంది చిత్తూరు జిల్లా మదనపల్లె అనే విషయం చాలా మందికి తెలియదు. నోబెల్ బహుమతి గ్రహీత, రవీంద్రనాథ్ టాగోర్ రాసిన బెంగాలీ గీతం లోని మొదటి భాగం ఇది. సంస్కృత పద భూయిష్టమైన బెంగాలీ భాషలో ఉంది. జనగణమన గీతాన్ని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ నిజానికి 1911లోనే రాశారు. అదే ఏడాది డిసెంబర్ 27న కోల్‌కతాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో కూడా దానిని ఆలపించారు. 1912 జనవరి లో ఈ గీతాన్ని "తత్వ భోదిని" అనే పత్రిక "భారత విధాత" అనే పేరుతో ప్రచురించింది. తర్వాత కూడా జాతీయోద్యమం నేపథ్యంలో ఆ గీతాన్ని అనేక సార్లు, అనేక వేదికల మీద ఆలపించారు. అయితే ఇప్పుడు మనం వినే ట్యూన్‌లో కాకుండా, నిర్దిష్టమైన స్వర కల్పన లేకుండా, ఎవరికి నచ్చిన రాగంలో వాళ్లు పాడుకునేవారు. భారత స్వాతంత్రోద్యమాన్ని బలపరిచిన డాక్టర్ అనీబిసెంట్ మదనపల్లెలో థియోసాఫికల్ కాలేజీని స్థాపించారు. ఐరిష్ జాతీయుడైన ప్రముఖ విద్యావేత్త జేమ్స్ హెన్రీ కజిన్స్ దాని ప్రిన్సిపాల్‌గా ఉండేవారు. లండన్ మ్యూజిక్ కాలేజిలో చదువుకున్న ఆయన భార్య మార్గరెట్ కజిన్స్ అక్కడ సంగీతాన్ని నేర్పించేవారు. 1919లో దక్షిణ భారతదేశ పర్యటనలో ఉన్న రవీంద్రనాథ్ ఠాగూర్ ఒకరోజు బెంగళూరు చేరుకున్నారు. మదనపల్లె వాతావరణం, జేమ్స్ కజిన్స్ కవిత్వం అంటే చాలా ఇష్టమైన ఠాగూర్, కజిన్స్ అక్కడే ఉన్న విషయం తెలుసుకుని, ఆయన విశ్రాంతి కోసం మదనపల్లెలోని థియోసాఫికల్ కాలేజీ చేరుకున్నారు. ఠాగూర్‌కు ప్రశాంత వాతావరణం కలిగిన థియోసాఫికల్ కాలేజీలో ప్రతి బుధవారం భోజనాల తర్వాత విద్యార్థులంతా కలిసి పాటలు పాడేవాళ్లు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఠాగూర్, ఒక కార్యక్రమంలో పాల్గొని, ఆ సందర్భంగా ఆయన స్వయంగా తన గొంతుకతో జనగణమన ఆలపించారు. ఠాగూర్ కంఠస్వరం నుంచి వెలువడిన ఆ పాటకు విద్యార్థులంతా గొంతు కలిపారు. మార్గరేట్ కజిన్స్ కూడా ఆ సమయంలో అక్కడే ఉండి, పాటలోని దేశభక్తిని, జాతీయ భావాన్ని గమనించారు. కానీ అప్పటికి జనగణమనను ఎవరికి వారే తోచిన రీతిలో పాడుకునే వారు. ఎవరూ రాగయుక్తంగా పాడ లేదు. కనుక దానిని తానే స్వరబద్ధం చేయాలని నిర్ణయించు కున్నారు. తెల్లవారి ఆమె ఠాగూర్‌ను కలిసి జనగణమనను స్వరబద్ధం చేయాలన్న తన కోరికను వెలిబుచ్చారు. దీనికి అంగీకరించిన ఠాగూర్, ఆమెకు ఆ పాట అర్థాన్ని వివరించారు. దానికి స్వరం ఎలా ఉంటే బాగుంటుందో సూచించారు. తర్వాత మార్గరేట్ కజిన్స్ తన విద్యార్థినుల సహాయంతో ప్రతి పదానికి అర్థం తెలుసుకుంటూ దానికి. బాణీ సమకూర్చారు. తర్వాత ఠాగూర్‌కు తాను కట్టిన స్వరాన్ని వినిపించారు. కొన్ని చిన్న చిన్న సంగీత పరికరాలతో విద్యార్థులు రాగయుక్తంగా పాడిన జనగణమన గీతాన్ని విన్న ఠాగూర్ ఆమెను ఎంతగానో అభినందించారు. బెంగాల్‌లో పుట్టిన జనగణమన గీతం మదనపల్లెలో స్వరాన్ని సమకూర్చు కున్నది. రవీంద్రనాథ్ ఠాగూర్ మదనపల్లెలో ఉన్న సమయంలోనే ఒక ఉదయాన థియోసాఫికల్ కాలేజీ ప్రాంగణం లోని చెట్టుకింద కూర్చుని జనగణమనను ఆంగ్లం లోనికి అనువదించారు కూడా. తర్వాత దానిని తన అందమైన చేతిరాతతో రాయడమే కాకుండా, కింది భాగంలో దాని పేరు 'మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా' అని రాశారు. దాని కింద ఫిబ్రవరి 28, 1919 అని రాసి, సంతకం చేసి, మార్గరేట్ కజిన్స్‌కు బహుమానంగా ఇచ్చారు. మదనపల్లె కాలేజీ వదలివెళ్లే ముందు ఠాగూర్ దానిని 'దక్షిణ భారతదేశపు శాంతినికేతన్' అని కీర్తించారు. ఈ గీతానికి సంగీత బాణీ కూడా ముందుగా ఠాగూర్ సృష్టించారు. దేశభక్తి గేయమైన జనగణమన బాణీ కనుగుణంగా ఈ గీతాలాపన చేసేందుకు 52 సెకండ్లు పడుతుంది. అప్పుడప్పుడు మొదటి, చివరి పాదాలను మాత్రమే పాడే పద్ధతి కూడా ఉంది. దీనికి 20 సెకండ్లు పడుతుంది. 1950 జనవరి 24 న జాతీయగీతంగా రాజ్యాంగ సభ స్వీకరించింది... 'జన గణ మన' ఇక నుంచీ మన కొత్త గణతంత్ర రాజ్యానికి జాతీయ గీతమనీ, దీన్ని అంతా గౌరవించి ఆదరించాలనీ 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఓ ప్రకటన చేశారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహోన్నత పాత్ర పోషించిన 'వందేమాతరం' గీతాన్ని కూడా జన గణ మనతో సమానంగా గౌరవించి ఆదరించాలి" అని ఆ రోజున రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. భారతదేశ రాజ్యాంగం ఆర్టికల్ 51ఏలో ఈ గీతాన్ని గౌరవించా లంటూ ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రస్తావన కనిపిస్తుంది. "ప్రతి పౌరుడూ రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలి. జాతీయ పతాకం, జాతీయ గీతం వంటి రాజ్యాంగ ఆదర్శాలు, లక్ష్యాలు, సంస్థలను గౌరవించాలి" అని ఈ చట్టం పేర్కొంటున్నది. ప్రార్థనగా, కృతజ్ఞతగా పఠించే 52 సెకన్ల ఈ చిన్న గీతానికి ఉన్నంత గుర్తింపు , భారత దేశంలో, ప్రపంచంలో కూడా మరే గీతానికీ లేదు. మన జాతీయ గీతం దేశ సమైక్యతకు సరైన ప్రతీకగా నిలిచింది. జాతీయ గీతం, జాతీయ పతాకం పట్ల గౌరవం, ప్రేమాభిమానాలు ప్రదర్శించడమంటే మాతృభూమిని గౌరవించు కోవడమే అవుతుంది. ఇది ప్రతి ఒక్కరిలో దేశభక్తిని, జాతీయ భావాన్ని నింపడానికి ఉపకరిస్తుంది. జనగణమన పాడినప్పుడు దాని అర్థాన్ని కూడా ఒక్కసారి మననం చేసుకోవాలి. దాని నేపథ్యాన్ని, అర్థాన్ని, ప్రాధాన్యతను గుర్తించి, తర్వాత తరం వారికి చేర్చాల్సిన అవసరం అనివార్యంగా ఉంది

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ ఆది.

**పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ వినతి.**

**నిధులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులో ఆయన నివాసంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించవలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు.

కలికోట సూరమ్మ కుడి, ఎడమ కాల్వల నిర్వాణ భూసేకరణకు నిధులు మంజూరు చేయాలి.

కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండలాల వరద ప్రధాయిని కలికోట సూరమ్మ చెరువు కుడి,ఎడమ కాలువల నిర్మాణానికి భూ సేకరణ నిధులను విడుదల చేయవలసిందిగా కోరారు. ఇప్పటికే గత పది రోజుల క్రితం కుడి, ఎడమ కాలువల నిర్మాణ భూసేకరణ కోసం 10 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగిందని, ఇంకా కొన్ని నిధులు విడుదల చేస్తే కుడి, ఎడమ కాలువల నిర్మాణం పూర్తవుతుందని ముఖ్యమంత్రి కి ఆది శ్రీనివాస్ వివరించారు.

గతంలో పీసీసీ అధ్యక్షులుగా, రేవంత్ రెడ్డి ఉన్న సమయంలో కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టును స్వయంగా వచ్చి పరిశీలించారని, ఆనాడు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ప్రాజెక్టు పనిని ప్రారంభించి నేడు మత్తడి నిర్మాణం పూర్తి చేసుకున్నామని ప్రస్తుతం కట్ట పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కుడి ఎడమ కాలువల నిర్మాణం పూర్తయితే సుమారు 43 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. రెండు విడతలుగా నిధులు మంజూరు చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

చందుర్తి- మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి మరిన్ని నిధులు మంజూరు చేయండి.

చందుర్తి- మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే అటవీశాఖ అనుమతులు వచ్చి ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి ఏడు కోట్ల రూపాయల పైచిలుకు నిధులు కేటాయించిందని, రోడ్డు నిర్మాణం పూర్తవడానికి మరో 10 కోట్ల రూపాయల అవసరం ఉందని కావున సంబంధిత శాఖ పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయవలసిందిగా ముఖ్యమంత్రిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. గతంలో చందుర్తి- మోత్కురావుపేట రోడ్డుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించాడని గుర్తు చేశారు. చందుర్తి- మోత్కరావుపేట రోడ్డు నిర్మాణ పూర్తయితే రాకపోకలకు ప్రజలకు సౌలభ్యంగా ఉంటుందని తెలిపారు.

మూల వాగు, పెంటి వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించండి.

కోనరావుపేట మండలం పరిధిలోని మూలవాగు - పెంటివాగులపై బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు కేటాయించవలసిందిగా కోరారు.

మూల వాగు - పెంటి వాగు పై ప్రత్యేకంగా ఈ గ్రామాల మధ్య బ్రిడ్జిల నిర్మాణానికి దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. బావు సాయి పేట - వెంకట్రావుపేట గ్రామాల మధ్య, మామిడిపల్లి- నిజామాబాద్ గ్రామాల మధ్య, వట్టి మల్ల - నిమ్మపల్లి, వెంకట్రావుపేట - కొండాపూర్ గ్రామాలలో బ్రిడ్జిల నిర్మాణాన్ని చేయవలసిందిగా ముఖ్యమంత్రిని కోరగా హెచ్ ఏ ఎం స్కీం లో సంబంధిత బ్రిడ్జిల నిర్మాణం చేపడతానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.

# మాది పేదల ప్రభుత్వం

**విద్య, వైద్యానికి ప్రాధాన్యమిస్తున్న తెలంగాణ ప్రభుత్వం**

**రూ 200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం**

**బిఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వాలె**

**అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలాంటివి**

**మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్**



**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 12(ప్రజాబలం)మెదక్ జిల్లా:**మెదక్/మాది పేదల ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో విద్య, వైద్యానికిఅధికప్రాధాన్యమిస్తున్నామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు.

అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

శుక్రవారం మెదక్ పట్టణంలోని జికెఆర్ గార్డెన్స్ లో మెదక్ నియోజకవర్గం లోని 223మంది లబ్ధిదారులకు రూ 63లక్షల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధివైపుపయనిస్తుందన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు,తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విదంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామనితెలిపారు.అన్నదాతలకు రైతు భరోసా, రుణమాఫీ అందజేసినట్లు తెలిపారు,నియోజకవర్గం లో మౌళిక వసతుల కల్పన కోసం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తున్నామన్నారు,నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు తెచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.మెదక్ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి కష్ట సుఖాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి సంక్షేమానికి అహర్నిశలుకృషిచేస్తామన్నారు.రామాయంపేట పట్టణంలో రూ 200కోట్ల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు.పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ లో ప్రసిద్ధి గాంచిన ఏడుపాయల దుర్గ భవాని టెంపుల్, ప్రపంచంలో ప్రసిద్ధి గాంచిన మెదక్ చర్చి ల అభివృద్ధి కి గత ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా కేటాయించలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, శంకర్, బ్లాక్ కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్, శ్రీనివాస్ చౌదరి,మహేందర్ రెడ్డి, నాగరాజు, ఆంజనేయులు గౌడ్, లింగం, శంకర్, రాజిరెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్ క్రిష్ణ, కోర్వి రాములు, హంజాద్, లల్లూ, మహిపాల్ యూత్ కాంగ్రెస్ మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్ నియోజకవర్గంలోని పలు ఆలయాల అభివృద్ధిపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష



**కొడంగల్ ప్రజాబలం ప్రతినిధి** కొడంగల్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం , దౌల్తాబాద్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, కోస్గిలోని శివాలయం, వేణుగోపాల స్వామి ఆలయాలను సమూలంగా అభివృద్ధి చేయాలని నిర్ణయం.

ఆరు ఎకరాల విస్తీర్ణంలో టీటీడీ తరహాలో కొడంగల్ లోని చారిత్రక శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదనలను ఆమోదించిన సీఎం

ఆలయ అభివృద్ధికి సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రికి వివరించిన అధికారులు

ప్రాకార మండపం, మాడ వీధులు, భూ వరాహ స్వామి దేవాలయం, గర్భగుడి, మహా మండపం డిజైన్లను సీఎంకు చూపించిన అధికారులు.

దౌల్తాబాద్, కోస్గి ఆలయాల అభివృద్ధికి సంబంధించిన డిజైన్లను పరిశీలించిన సీఎం

డిజైన్లపై అధికారులకు పలు సూచనలు చేసిన సీఎం

రాతి కట్టడాలతో ఆలయాలను అద్భుతంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించిన సీఎం

ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం ముఖ్య కార్యదర్శులు శేషాద్రి, శ్రీనివాస రాజు, కార్యదర్శి మాణిక్ రాజ్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## రాబోయే 3రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

**ఆగస్టు 12, 2025-నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి** రాబోయే 3రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి సీఎస్ రామకృష్ణారావు, పలువురు మంత్రులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం, ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అధిక వర్షాల వల్ల హఠాత్తుగా వరదలు వచ్చే ప్రమాదం ఉన్నందున పశుకాపరులకు జాగ్రత్తలు తెలియజేయాలని, ప్రమాదకర వంతెనల వద్ద వరదల సమయంలో ప్రజలు దాటకుండా పోలీసులు కాపలా ఉండాలని సీఎం ఆదేశించారు. రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్న వెంటనే మరమ్మతులు చేపట్టాలని, విద్యుత్ సరఫరా అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరించాలని సూచించారు. వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలకుండా వైద్యసిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో మాట్లాడుతూ, భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టుల గేట్లు ఎత్తాల్సిన పరిస్థితి వస్తే ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. శాఖల అధికారులు తమ కార్యాలయాల్లో నిరంతరం అందుబాటులో ఉండి, సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను తప్పక పాటించాలని, కాజ్‌వేలపై ప్రయాణం నిషేధించాలని, చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోతే వెంటనే స్పందించాలని, శిథిల భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలని సూచించారు. నదులు, వాగుల వద్దకు ఎవరూ వెళ్లకుండా చూడాలని, నీటి కలుషితం వల్ల వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య శాఖ ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి శాఖ అధికారులు తమ సిబ్బందితో సమావేశాలు నిర్వహించి ప్రజలకు టామ్‌టామ్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. కలెక్టరేట్‌లో 24/7 గంటలు కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని, అత్యవసర పరిస్థితుల్లో 91005 77132 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ ప్రజలను కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# భారత యువత- సమస్యలు, సవాళ్లు

ఆగస్టు 12 అంతర్జాతీయ యువ దినోత్సవం. ఈరోజు కేవలం ఉత్సవంగా కాకుండా, యువతకు రాజకీయ హక్కులు, నాణ్యమైన విద్య, సరైన ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన తక్షణ అవసరాన్ని గుర్తుచేసే రోజుకావాలి. ఇవి అందకపోతే, మనం గర్వంగా చెప్పుకునే యువ జనాభా లాభం వృథా అవుతుంది. ఎందుకంటే, భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశం. నివేదికల ప్రకారం.. మన దేశం మొత్తం జనాభాలో పదిహేను నుండి 29 ఏళ్ల వయసున్న యువ జనాభా 42 కోట్ల మంది. వీరు మొత్తం జనాభాలో సుమారు 29 శాతం. యువత సగటు వయస్సు కేవలం 28.4 సంవత్సరాలు. కానీ, రాజకీయ రంగంలో యువత ప్రాతినిధ్యం ఇంకా పరిమితంగానే ఉండటం ఆందోళన కలిగించే అంశం. దేశంలో యువత అధికం ఉన్నప్పటికీ, ప్రతినిధుల వయస్సు పెరుగుతోంది. 17వ లోక్‌సభలో 41 ఏండ్ల లోపు ఎంపీలు కేవలం 64 మంది మాత్రమే.ఇది యువతలో రాజకీయ శూన్యతను ఎత్తిచూపుతోంది. విద్యారంగం కూడా సమాన సవాళ్లను ఎదుర్కొంటోంది. 15-24 ఏళ్ల వయస్సు గల యువతలో సాక్షరత రేటు 81శాతం మాత్రమే. పురుషుల్లో 84.4శాతం, మహిళల్లో 74.4శాతం. రాష్ట్రాల వారీగా చూస్తే, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో యాభై శాతానికి పైగా యువత డిగ్రీ లేదా అంతకంటే ఎక్కువ చదువు పూర్తిచేస్తుంటే, బీహార్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ సంఖ్య 20 నుంచి 22 శాతం మాత్రమే. కొన్నిచోట్ల 25శాతం యువతకే ప్రాథమిక విద్య ఉంది. యునెస్కో నివేదిక ప్రకారం, "లెర్నింగ్ పావర్టీ" ఇంకా కొనసాగుతూనే ఉంది అనేక పిల్లలు పాఠశాలకు వెళ్లినా సాదాసీదా వాక్యాన్నే అర్థం చేసుకోలేకపోతున్నారు. ఉపాధ్యాయుల కొరతతో, పాఠశాలల్లో విద్యార్థి ఉపాధ్యా య నిష్పత్తి 40:1 కంటే ఎక్కువగా ఉంది. ఆర్థిక వృద్ధి రేటు కూడా ఆందోళన కలిగిస్తోంది. 2003-15 మధ్య దేశం సగటున 7.8 శాతం వృద్ధి సాధించినా, 2014-24లో ఇది 5.8శాతానికి పడిపోయింది. అంతర్జాతీయ అంచనాల ప్రకారం 2020-30లో భారత వృద్ధి రేటు 6.7శాతానికి మించదట. ఎనిమిది శాతం వృద్ధి రేటు సాధించకపోతే, యువ జనాభా లాభం చేజారిపోతుంది. తయారీ రంగం 2014లో 17శాతం నుంచి 2022లో 13శాతానికి పడిపోవడం 'మేక్ ఇన్ ఇండియా' ఆశలపై నీళ్లు చల్లింది. ఉద్యోగ అవకాశాల లోటు పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోంది. యువ నిరుద్యోగం 2017-18లో 17.8శాతం ఉండగా, 2022-23లో పది శాతానికి తగ్గింది. కానీ 2024లో మళ్లీ 16.03శాతానికి పెరిగే అవకాశం ఉంది. దేశంలోని నిరుద్యోగుల్లో 83శాతం మంది యువతే. 2022లో నిరుద్యోగ యువతలో 65.7శాతంమంది కనీసం మాధ్యమిక విద్య లేదా అంతకంటే ఎక్కువ అర్హత కలవారు అంటే చదువు ఉన్నా ఉద్యోగం లేదు. ఇది విద్యలో నేర్పే నైపుణ్యాలు, ఉద్యోగ మార్కెట్ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని చూపిస్తోంది.పట్టభద్రుల్లో నిరుద్యోగ రేటు 29.1శాతంగా ఉందని అంతర్జాతీయ కార్మిక సంస్థ %-% భారతదేశ ఉపాధి నివేదిక 2024 తెలిపింది. ఇది వారి నైపుణ్యాలకు, ఉద్యోగ మార్కెట్ అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని స్పష్టంగా సూచిస్తోంది. ఉద్యోగ లేమి, ఆర్థిక అనిశ్చితి, సామాజిక ఒత్తిళ్లు, పోటీ వాతావరణం వంటివి యువతపై తీవ్రమైన మానసిక ఒత్తిడిని పెంచుతోంది. 2022లో కేవలం 15.6శాతం యువతే వృత్తి శిక్షణ పొందగా, వారిలో కేవలం నాలుగు శాతం మందికే అధికారిక సర్టిఫికేషన్ వచ్చింది. ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద 1.6కోట్ల యువత శిక్షణ పొందినా, వారిలో పదిహేను శాతం మందికే ఉద్యోగం దొరికింది. కొన్ని రాష్ట్రాల్లో ఉదాహరణకు కర్నాటకలో "యువనిధి" పథకం నమోదైనవారు ఎక్కువైనా, శిక్షణ పొందిన వారు తక్కువ. నిరుద్యోగ భృతి కోల్పోతామనే భయం, అవగాహన లోపం పాల్గొనడాన్ని అడ్డుకుంటున్నాయి. తెలంగాణలో, రాజీవ్ యువ వికాసం పథకానికి 16 లక్షల దరఖాస్తులు వచ్చినప్పటికీ, కొత్త సంక్షేమ పథకాలు వాయిదా పడటంతో ఇది తాత్కాలికంగా నిలిచిపోయింది. రాజకీయ భాగస్వామ్యం, విద్యా నాణ్యత, ఉద్యోగ అవకాశాలు ఈ మూడు రంగాల్లో లోపాలు ఉన్నప్పుడు, యువతను సమర్థంగా దేశాభివృద్ధి దిశగా నడిపించడం కష్టసాధ్యం. అంతర్జాతీయ యువ దినోత్సవం కేవలం జ్ఞాపక దినం కాకుండా, చర్యకు పిలుపుగా మారాలి. యువతకు నిజమైన రాజకీయ స్వరం, నాణ్యమైన విద్య, తగిన నైపుణ్యాలు, విస్తృత ఉపాధి అవకాశాలు అందించాలి. 2040 తర్వాత యువ జనాభా లాభం మన చేతుల్లో ఉండదు. కాబట్టి, ఇప్పటినుంచే ధైర్యవంతమైన చర్యలు తీసుకుంటే, భారత యువత దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే ప్రధానశక్తిగా నిలుస్తుంది. ఇదే మన యువతకు, దేశానికి అసలు సందేశం.

## 225 చుట్టూ రాజకీయం

విజయవాడ, ఆగస్టు 12, రాష్ట్రంలో రాజకీయాలు కీలక మలుపులు తిరుగుతున్నాయి. కూటమి దూకుడు మీద ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం దిశగా ప్రణాళికలు వేస్తోంది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల అరెస్టుల పర్వం కొనసాగుతోంది. ముఖ్యంగా వైసీపీ హయాంలో భారీ ఎత్తున అవినీతి, కుంభకోణాలు జరిగాయని కూటమి ప్రభుత్వం చెబుతోంది. ఇంకోవైపు అవన్నీ రాజకీయ కక్షపూరిత కేసులని వైసీపీ చెప్పుకొస్తోంది. అయితే లోలోపల మాత్రం ఎవరికీ వారే పట్టుబిగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. 2029 ఎన్నికలను టార్గెట్ చేసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇవ్వకూడదని చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ బలంగా నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని చెబుతూ ప్రజల్లోకి వెళ్లేందుకు జగన్ నిర్ణయించుకున్నారు. దీంతో ఏపీలో రాజకీయం రోజుకో మలుపు తిరుగుతోంది. ఎత్తుకు పైఎత్తులు కొనసాగుతున్నాయి.అయితే వచ్చే ఎన్నికల నాటికి ఏపీవ్యాప్తంగా నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుందని అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఏపీలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. నియోజకవర్గాల పెంపు విషయాన్ని ప్రస్తావించారు. ఏపీలో మరో 50 అసెంబ్లీ నియోజకవర్గాలు పెరుగుతాయని అంచనా వేశారు. తద్వారా అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 225 కు చేరుకొనుంది. అయితే నియోజకవర్గాల పెంపును దృష్టిలో పెట్టుకొని ప్రధాన రాజకీయ పార్టీలు సరికొత్త వ్యూహంతో ముందుకు వెళుతున్నాయి. ఈ విషయంలో ఎవరి అంచనాలు వారికి ఉన్నాయి. అయితే నియోజకవర్గాల విభజనతో పాటు పెంపునకు సంబంధించి అధికార కూటమి మాట చెల్లుబాటు అయ్యే అవకాశం ఉంది. వారికి అనుకూలంగా నియోజకవర్గాల పునర్విభజన ఉండే అవకాశం ఉంటుంది. చివరిసారిగా 2009లో నియోజకవర్గాల పునర్విభజన సమయంలో అప్పటి కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా జరిగింది. ఇప్పుడు కూడా టిడిపి కూటమికి లాభం చేకూరే అవకాశం ఉంది.ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ బలమైన స్థితిలో ఉంది. 135 అసెంబ్లీ సీట్లలో ఆ పార్టీ విజయం సాధించింది. అయితే ఇంకా భవిష్యత్తు వ్యూహరచన లో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను భారీగా ఆకర్షించగలిగింది. కేవలం నియోజకవర్గాల పునర్విభజన దృష్టిలో పెట్టుకొని వైసీపీలో ఉన్న బలమైన నేతలను టిడిపిలోకి రప్పించింది. అనివార్య కారణాలతో సిట్టింగ్ ఎమ్మెల్యేలను మారిస్తే ప్రత్యామ్నాయంగా కొంతమంది నేతలను సిద్ధం చేసుకుంది. నియోజకవర్గాల పెంపుతో లభించే స్థానాలకు ముందస్తుగానే నేతలను సంసిద్ధులను చేసింది తెలుగుదేశం పార్టీ. ఒకటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయడం.. రెండు భవిష్యత్తు అవసరాల దృష్ట్యా వైసీపీ నేతలను ఆకర్షించడం.. ఇలా ద్విముఖ వ్యూహంలో తెలుగుదేశం పార్టీ ఉంది.జనసేనకు సంబంధించి నియోజకవర్గాల పెంపు పై కూడా దృష్టి పెట్టింది. అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. మొన్నటి ఎన్నికల్లో సూపర్ విక్టరీ కొట్టింది జనసేన. 21 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి శతశాతం విజయం సాధించింది. వచ్చే ఎన్నికల నాటికి మరిన్ని సీట్లు పొందాలని చూస్తోంది. నియోజకవర్గాల పెంపులో భాగంగా.. పెరిగిన సీట్లలో మెజారిటీ స్థానాలను దక్కించుకోవాలన్న ఆలోచనలో ఉంది. ముఖ్యంగా రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో పార్టీని విస్తరించాలని చూస్తోంది. అందుకే బలమైన నేతలను ముందుగా పార్టీలోకి రప్పించింది. నియోజకవర్గాల పెంపు పై ఒక అంచనాకు వస్తే మరింత మంది నేతలను పార్టీలోకి రప్పించేందుకు వ్యూహరచన చేస్తోంది. ముఖ్యంగా ఈసారి జనసేన రాయలసీమ జిల్లాలపై దృష్టి పెట్టే ఛాన్స్ కనిపిస్తోంది.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి భిన్నంగా ఆలోచన చేస్తున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకతతో ప్రజలు తమ వైపు చూస్తారని అంచనా వేస్తున్నారు. ఒకేసారి 50 నియోజకవర్గాల పెంపుతో తమకు కలిసి వస్తుందని ధీమాతో ఉన్నారు. పొత్తులో భాగంగా చాలామంది నేతలకు సీట్లు దక్కవని.. అటువంటి వారంతా వైసిపి వైపు చూడడం ఖాయమని భావిస్తున్నారు. ఇలా నియోజకవర్గాల పెంపు పై అన్ని పార్టీలు ఆశలు పెట్టుకున్నాయి. అయితే అసలు నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందా? నియోజకవర్గాల పెంపు ఉంటుందా? అన్నదానిపై స్పష్టత లేదు.

## కానుకలతో పవన్ కళ్యాణ్



పిఠాపురం, ఆగస్టు 12, రాజకీయాల్లో ట్రెండ్ మారింది. ఇన్నాళ్ల మాదిరిగా ఏడాదికి ఒకసారి నియోజకవర్గానికి వెళ్తామంటే ఓటర్లు నుంచి నిరసనలు తప్పదు. ఫలితంగా అధికార ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవు. దీన్ని గమనించిన ప్రధాన పార్టీలు బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ పార్టీల నేతలు రూటు మార్చారు. నిత్యం ప్రజలతో ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉండాలని పదే పదే అగ్రనేతలు చెబుతున్నారు. ఈ ట్రెండ్‌ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాగానే ఫాలో అవుతున్నారు. ఒకవేళ బిజీ వల్ల నియోజకవర్గానికి వెళ్లకపోయినా నిత్యం అక్కడి ప్రజలతో టచ్‌లో ఉంటున్నారు. సమయం, సందర్భం బట్టి రకరకాల కానుకలను ప్రజలకు అందజేస్తున్నారు. శనివారం రాఖీ పండగ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలో 1500 మంది వితంతు మహిళలకు చీరలు పంపారు. వాటిని నియోజకవర్గంలో నేతలు మహిళలకు అందజేశారు. వాటిని అందుకున్న మహిళలు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. రక్షాబంధన్ రోజు ఊహించని కానుక డిప్యూటీ సీఎం నుంచి రావడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అన్నట్లు మొన్న అల్లూరు జిల్లా టూర్‌కి వెళ్లారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఆ గిరిజన గ్రామానికి తన తోటలో పడిన మామిడిపండ్లను పంపి అక్కడి ప్రజలకు అందజేశారు. దీంతో ఆ గ్రామ ప్రజలు పవన్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞత తెలిపారు. ఓ వైపు సినిమాలు, మరోవైపు అధికారులు, ఇంకోవైపు నేతల వరుస సమావేశాలతో నిత్యం బిజీగా ఉంటున్నారు పవన్ కళ్యాణ్. దీంతో నియోజకవర్గానికి ఆయన దూరమయ్యారనే వాదన లేకపోలేదు. ఇప్పుడు ఆ గ్యాప్‌ని ఫుల్ చేసుకునే పనిలో పడినట్టు కనిపిస్తోంది. ఈ క్రమంలో రాఖీ పండగ నేపథ్యంలో నియోజకవర్గంలో 1500 మందికి చీరలు పంపారని అంటున్నారు. రేపటి రోజున డిప్యూటీ సీఎం ప్రజలకు ఇవ్వబోయే గిఫ్ట్ ఏంటంటూ చర్చించుకోవడం మొదలైంది. ఒకవిధంగా చెప్పాలంటే ఆ తరహా పద్దతి ఇప్పటివరకు ఏ రాజకీయ నేతలు పాటించిన సందర్భాలు లేవు. కానీ పవన్ అలా కాదని అంటున్నారు. జరుగుతున్న పరిణామాలు గమనించిన రాజకీయ విశ్లేషకులు పవన్ కొత్త ట్రెండ్ సెట్ చేస్తున్నారని అంటున్నారు. రాబోయే రోజుల్లో పవన్ నుంచి ప్రత్యేక కానుక ఏ ప్రాంతానికి వెళు ్తుందో చూడాలి. పిఠాపురం ఆడపడుచులకు రాఖీ కానుక పంపించిన పిఠాపురం ఓఒం, ఉపముఖ్యమంత్రి శ్రీ ఏఖజీలిజీనిఐజీశ్రీఎజీని గారు. పిఠాపురానికి చెందిన 1,500 మంది వితంతు మహిళలకు చీరలు పంపిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు. ఊహించని రక్షాబంధన్ కానుకకి ధన్యవాదాలు తెలిపారు.

## సూర్యలంక బీచ్ కు మహర్దశ..

గుంటూరు, ఆగస్టు 12, పర్యాటక రంగం మీద ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్‌ను అభివృద్ధి చేయాలని సంకల్పించింది. స్వదేశీ దర్శన్ 2.0 కార్యక్రమం కింద సూర్యలంక బీచ్ అభివృద్ధికి కేంద్రం రూ.98 కోట్లు మంజూరు చేసింది.

ఈ నేపథ్యంలో సూర్యలంక బీచ్‌లో మౌలిక వసతుల అభివృద్ధి, పార్కింగ్ సౌకర్యాలు,. ఎలక్ట్రికల్ మినీ బస్సులు, బ్యాటరీ వాహనాలు వంటివి ఏర్పాటు చేయాలని అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. తొలివిడతలో 50 కోట్ల పనులకు టెండర్లు కూడా పిలిచారు.రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగానే ఎయిర్‌డ్రోమ్‌ల అభివృద్ధి, హోమ్‌స్టేల నిర్మాణం, కారవాన్ టూరిజం వంటి సరికొత్త ఆలోచనలు చేస్తోంది. అలాగే రాష్ట్రంలో అడ్వెంచర్ టూరిజం, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ఉన్న పొడవైన సముద్రతీరాన్ని పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. సముద్ర తీరం వెంట ఉన్న దర్శనీయ ప్రాంతాలు, సముద్ర తీరాల అభివృద్ధి మీద ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్‌కు త్వరలోనే మహర్దశ పట్టనుంది.సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వం సహకారంతో సూర్యలంక బీచ్ ను అన్నిరకాలుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా కేంద్ర పథకమైన స్వదేశీ దర్శన్ 2.0 కింద సూర్యలంక బీచ్‌ను అభివృద్ధి చేయనున్నారు. స్వదేశీ దర్శన్ 2.0 కార్యక్రమం కింద సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.98 కోట్లు మంజూరు అయ్యాయి.

దీంతో బీచ్ అభివృద్ధి కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదిక కూడా రూపొందించారు. తొలిదశలో రూ.50 కోట్ల పనులకు టెండర్లు పిలిచిన అధికారులు.. త్వరలోనే కాంట్రాక్టర్లకు పనులు అప్పగించనున్నారు. పనులన్నీ సకాలంలో పూర్తి అయితే సూర్యలంక బీచ్ రూపురేఖలు మారిపోనున్నాయి.స్వదేశీ దర్శన్ కింద మంజూరైన 98 కోట్ల రూపాయల నిధులతో సూర్యలంక బీచ్‌కు ఇరువైపులా స్వాగత ద్వారాలు ఏర్పాటు చేస్తారు. అలాగే కార్లు, బస్సులు, బైకుల కోసం పార్కింగ్ సౌకర్యాలు అభివృద్ధి చేయనున్నారు. సముద్ర తీరంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించి షాపులు ఏర్పాటు చేయనున్నారు.

అలాగే సైక్లింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టనున్నారు. పాదచారుల కోసం వాకింగ్ ట్రాకులు.. బీచ్ చూడటానికి వచ్చే పర్యాటకుల కోసం రిసార్టులు, వ్యూపాయింట్‌లు నిర్మించనున్నారు.అలాగే సూర్యలంక బీచ్‌లో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసి పటిష్టమైన భద్రతాఏర్పాట్లు చేయనున్నారు. డస్ట్‌బిన్‌ల ద్వారా చెత్త సేకరణ, రెండు ఎలక్ట్రికల్ మినీ బస్సులు, బ్యాటరీ వాహనాలు అందుబాటులో ఉండనున్నాయి. కార్లు, ఫోర్ వీలర్స్ కోసం 5 ఛార్జింగ్ స్టేషన్లు, ద్విచక్ర వాహనాల కోసం 3 ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు.

## పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రారంభం

కడప జిల్లాలో జడ్పిటిసి ఉప ఎన్నికల ప్రకీయ ప్రారంభమైంది. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నికలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. పులివెందుల జెడ్పిటిసి బరిలో 11 మంది, ఒంటిమిట్ట జెడ్పిటిసి బరిలో 11 మంది అభ్యర్థులు ఉన్నారు. బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోనెందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. ఈనెల 14 వ తేదీన ఓట్ల లెక్కింపు ఉండబోతుంది. పులివెందులలో అన్ని సమస్యాత్మక కేంద్రాలు కావడంతో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఏపీకి ఫుల్ కనెక్టివిటీ

విజయవాడ, ఆగస్టు 12, ఏపీని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలని ఆలోచన చేస్తోంది ప్రభుత్వం. ఎటువైపు వెళ్లినా రోడ్డు, రైలు, విమాన సర్వీసులు ఉండాలన్నది సీఎం చంద్రబాబు ప్రధాన కోరిక. ఆ విధంగా అడుగులు వేస్తున్నారు. ఓ వైపు రోడ్లు-ఎయిర్‌పోర్టుల పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇంకోవైపు రైల్వే శాఖ అధికారులు కొత్త ప్రాజెక్టులపై ఫోకస్ చేశారు. ఏపీకి కొత్త రైల్వే జోన్ అపాయింటెడ్ డే కోసం తెర వెనుక వేగంగా పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం కొత్త జోన్ పీహెచ్‌ఓడీల నియామకం జరుగుతోంది. జనవరిలో జోన్ నోటిఫికేషన్ రావచ్చని అంచనా వేస్తున్నారు. ఇదెలా వుంచితే ఏపీలో వివిధ మార్గాల్లో కొత్త రైల్వేలైన్ల నిర్మాణం జరుగుతోంది. ప్రస్తుతమున్న లైన్లకు అదనంగా మరికొన్ని కలిపి 1,336.60 కిలోమీటర్ల మేరా లైన్ల నిర్మాణానికి ఆ శాఖ అధికారులు రైల్వే బోర్డుకు ప్రతిపాదనలు పంపారు. వీటికి దాదాపు రూ. 33 వేల కోట్ల వ్యయం అవుతుందని ఓ అంచనా. వాటిలో కొత్త లైన్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. భద్రాచలం-కొవ్వూరు కొత్త లైన్ అందులో ఉంది. ముద్దనూరు-పులివెందుల-ముదిగుబ్బ-ప్రశాంతి నిలయం కొత్త లైన్ అంటే 100 కిలోమీటర్లు ప్రతిపాదన చేశారు. దీనికితోడు అట్టిపట్టు-పుత్తూరు కొత్త లైన్ ఇది ఏపీ పరిధిలో ఉండనుంది. వెస్ట్ గోదావరి జిల్లాలో నిడదవోలు నుంచి విశాఖ దువ్వాడ వరకు మూడో, నాలుగు లైన్ల నిర్మాణాల కోసం డీపీఆర్ చేసిన వాటిలో ఉన్నాయి. అలాగే నల్లపాడు-కృష్ణ కెనాల్ స్టేషన్ల మధ్య మూడు-నాలుకతో లైన్, ఓబుళవారి పల్లి-రేణిగుంట- గుంతకల్లు మధ్య మూడు, నాలుగు లైన్ ఉన్నాయి. దీనికితోడుఇందుపల్లి-దుగ్గిరాల వద్ద బైపాస్ లు, రేణిగుంట వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జి, బళ్లారి నుంచి బిక్కజాజూర రెండో లైన్ కు సంబంధించిన డీపీఆర్‌ను అధికారులు బోర్డుకు పంపారు. అక్కడి గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఏపీలో రైల్వేకి చూడాల్సిన అవసరం లేదన్నది ప్రభుత్వ ఆలోచన. ఇవికాకుండా కొత్తగా రానున్న రైళ్లను విశాఖతోపాటు తిరుపతి నుంచి పెట్టాలని భావిస్తోంది. డీపీఆర్ పంపిన ప్రాజెక్టులకు సంబంధించి కొంతభాగం ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు భరించాలి. లేకపోతే భూములను సేకరించి ఇవ్వాలన్నది బోర్డు మాట. కాకపోతే విభజన చట్టం ప్రకారం ఈ ప్రాజెక్టులను రైల్వే నిధులతో చేట్టాలని దక్షిణ మధ్య రైల్వే జీఎంకు ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. వీటిలో కొన్నింటికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశముందని కొందరు అధికారులు



## ఎర్రిపల్లి, కనంపల్లెలో ఉద్రిక్తత

కడప పులివెందుల మండలం ఎర్రిపల్లిలో ఉద్రిక్తత నెలకొంది. అల్లరి మూకలు పోలింగ్ బూత్ ను ఆధీనంలోకి తీసుకుని పోలీసులను సైతం తరిమేసారు. గ్రామంలో మహిళలపై దాడి చేపసి అసభ్యంగా ప్రవర్తించారు. గ్రామంలో మహిళలు ఓటు వేయకుండా అడ్డుకున్నారు. మరోవైపు, కనంపల్లెలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఓట్లు వేయకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఓట్లు తామే వేసుకుంటామని పోలీసులపై తిరగబడ్డారు. అక్కడ పోలీసులకు, గ్రామస్తులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

# ప్రజా సంక్షేమంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 :** రాష్ట్రంలోని ప్రజల సంక్షేమంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమలు,శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇతర ప్రాంతాల నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార,చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,రాష్ట్ర రవాణా,వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు అధికారులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ వాతావరణ శాఖ నివేదిక ప్రకారం రానున్న రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు తక్షణ సహాయం, సౌకర్యార్థం ప్రతి జిల్లాలో పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని,జిల్లాలో వర్షాలు, వరదలు, ఘటనల వివరాలు ముందుగా కంట్రోల్ రూమ్కు సమాచారం అందించాలని, కంట్రోల్ రూమ్ 24 గంటలు అందుబాటులో ఉండాలని తెలిపారు.లోతట్టు,వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ తీగలు,స్తంభాలు, వాహనాలు అందుబాటులో ఉంచుకోవాలని,అత్యవసర సేవలు అందించే దిశగా అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు. వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రసవ తేదీకి సమీపంలో ఉన్న గర్భిణులను ఆసుపత్రులకు తరలించాలని, అవసరమైన మందులు, అంబులెన్స్ వాహనాలు,వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంచాలని, ప్రజల వైద్య అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో వరద నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బంధీగా నిర్వహించాలని, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లు-భవనాల శాఖ ఆధ్వర్యంలో వరద నీటి ప్రవాహానికి రోడ్లు దెబ్బతినే ప్రాంతాలను గుర్తించి వాహనదారులు,ప్రజలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా సూచికలు, ఇతర అప్రమత్తత ఏర్పాట్లు చేయాలని తెలిపారు.నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల అధికారులను సమన్వయం చేసుకొని వరద నీటి ఇన్ ఫ్లో,అవుట్,నీటి మట్టం సామర్థ్యం వివరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పశు సంవర్ధశాఖ ఆధ్వర్యంలో వరద కారణంగా పశువులు మృతి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,ఒకవేళ పశువులు మృతి చెందినట్లయితే సంబంధిత స్పష్టమైన వివరాలతో ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయాలని తెలిపారు. రాష్ట్ర,కేంద్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో బృంద సభ్యులు అప్రమత్తంగా ఉ ండాలని,కేంద్ర ప్రభుత్వ శాఖలు, ఆర్మీ,సంబంధిత శాఖల సమన్వయంతో ప్రజల రక్షణ కొరకు చర్యలు తీసుకోవాలని,అత్యవసర పరిస్థితులలో ఎయిర్ లిఫ్టింగ్కు సిద్దంగా ఉండాలని తెలిపారు. పంచాయతీ,పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో పోలీసు శాఖ సమన్వయంతో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,నదుల వద్దకు ప్రజలు ఎవరు వెళ్ళకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రకృతి విపత్తుల కారణంగా మృతి చెందిన వారి బాధితులకు అందించే పరిహారం ప్రక్రియ వేగవంతంగా చేయాలని తెలిపారు.పోలీసు శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ, వాగులు,నదుల వద్ద బందోబస్తు ఏర్పాట్లు,అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రజా రక్షణ దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు.భారీ వర్షాల నేపథ్యంలో అవాస్తవాలతో ప్రజలు భయాందోళనలకు గురి కాకుండా సమాచార, పౌరసంబంధాల శాఖ ఎప్పటికప్పుడు ప్రజలకు వాస్తవాలు వెలువరించి ప్రజలకు భరోసా కల్పించాలని, రేడియా సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం, తక్షణ సహాయం కొరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్లో విద్యుత్, నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల నుండి అధికారులు,సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.ఎ.భాస్కర్,బెల్లంపల్లి సబ్-కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోజాకు బిగిస్తున్న ఉచ్చు



తిరుపతి, ఆగస్టు 12, మాజీ మంత్రి ఆర్కే రోజా అరెస్ట్ కు రంగం సిద్ధమయినట్లు ప్రచారం ఊపందుకుంది. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పెద్దయెత్తున అవినీతి జరిగిందని కూటమి ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ నివేదికను ఈరోజు, రేపట్లో సమర్పించనుంది. ఈ నివేదిక తర్వాత ఆర్కే రోజాను అరెస్ట్ చేయడం ఖాయమని అంటును?నారు. ఇటీవల ఆర్కే రోజా రాజకీయంగా యాక్టివ్ అయ్యారు. ఆమె కూటమి ప్రభుత్వంపై పెద్దయెత్తున విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆర్కే రోజా నేతృత్వంలో జరిగిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో నివేదిక అందిన తర్వాత యాక్షన్ తీసుకుంటారని అటున్నారు. అది ఎప్పుడన్నది చెప్పకపోయినా వంద కోట్లకు పైగానే ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో అవినీతి జరిగిందిని విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ అధికారులు తేల్చినట్లు తెలిసింది. తెలుగుశం పార్టీలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆర్కే రోజా తర్వాత వైసీపీలో చేరారు. నగరి నియోజకవర్గంలో రెండు సార్లు విజయం సాధించారు. మూడోసారి మాత్రం 2024 ఎన్నికల్లో గాలి భాను ప్రకాష్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఇటీవల కాలంలో కొన్ని బుల్లి తెర షోలలో కూడా ఆర్కే రోజా పాల్గొంటున్నారు. ఇదే సమయంలో వైసీపీకి వాయిస్ గా మారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లపై ఆర్కే రోజా తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆర్కే రోజా లోకేశ్ రెడ్ బుక్ లో మొదటి పేజీలోనే పేరుందన్న టాక్ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. దీంతో రోజా చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు కనిపిస్తుంది. ఆర్కే రోజా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తొలి రెండున్నరేళ్లు ఏపీఐఐసీ కార్పొరేషన్ ఛైర్మన్ గా పనిచేసి తర్వాత టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా పదవి బాధ్యతలను చేపట్టారు. మంత్రిగా ఉన్న సమయంలో ఆడుదాం ఆంధ్ర పేరిట వైసీపీ ప్రభుత్వ హయంలో రాష్ట్రమంతటా క్రీడా సంబరాలను నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపించారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని టీడీపీ నేతలు సీఐడీ అధికారులకు ఫిర్యాదు కూడా చేశారు కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై సీఐడీకి ఫిర్యాదు చేశాయి.. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో వంద కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని వారు ఆరోపించారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ కూడా అదే తేల్చినట్లు తెలిసింది. ఆడుదాం ఆంధ్ర కేసులో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పేరు కూడా వినపడింది. పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు గత కొన్నాళ్లుగా విచారణ చేసి దీనికి సంబంధించిన ఆధారాలను సేకరించారు. కేవలం వైసీపీకి చెందిన వారికే బహుమతులను అందచేశారని, అలాగే నిధులను ఖర్చు చేయడంలోనూ చేతివాటాన్ని ప్రదర్శించారని విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ విచారణలో వెల్లడయినట్లు తెలిసింది. దీంతో ఆర్కే రోజాను అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జరుగుతుంది.

# సొంత వాహనాలతోనే డబ్బులు తరలింపు

విజయవాడ, ఆగస్టు 12, ఏపీలో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో భారీ కుంభకోణం జరిగిందని కూటమి అనుమానించింది. ప్రాథమికంగా వివరాలు సేకరించి తరువాత ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. గత కొద్దిరోజులుగా దర్యాప్తు చేస్తున్న ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం 12 మంది నిందితులను అరెస్టు చేసింది. మొత్తం 40 మంది నిందితులకు గాను.. కేసులో కీలక పాత్ర పోషించిన వారిని అరెస్టు చేయగలిగింది. ఈ మొత్తం కుంభకోణంలో 18 వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని.. 3,500 కోట్ల రూపాయలను పక్కదారి పట్టించారని చెబుతూ తొలి ఛార్జ్ షీట్ ను దాఖలు చేసింది. ఈరోజు రెండో ఛార్జ్ షీట్ కోర్టుకు సమర్పించనుంది. ప్రధానంగా ముగ్గురు వ్యక్తులకు సంబంధించి అవినీతి ఎలా చేశారో పక్కా ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. దీంతో ఈ చార్జ్ షీట్ మరింత ఆసక్తికరంగా మారింది. అయితే మళ్లీ విడత చార్జ్ షీట్ కు సంబంధించి మరో మూడు వారాల్లో కోర్టులో నివేదిస్తారని సమాచారం.మద్యం కుంభకోణంలో రాజ్ కసిరెడ్డి ప్రధాన నిందితుడు. ఆయనే సూత్రధారి అని నిర్ధారించింది ప్రత్యేక దర్యాప్తు బృందం. మద్యం వ్యాపారంలో ఆరితేరిన రాజ్ కసిరెడ్డిని అప్పటి ప్రభుత్వ పెద్దలు ముడుపుల వ్యవహారాన్ని అప్పజెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఆయన అరెస్ట్ చాలా నాటకీయంగా జరిగింది. ఈ కేసులో ఏ 5 నిందితుడు విజయసాయిరెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ నేత అయిన విజయసాయిరెడ్డి కాకినాడ సి పోర్ట్ కేసు విచారణకు హాజరయ్యారు. ఆ సందర్భంలోనే ఆయన చెప్పుకొచ్చారు రాజ్ కసిరెడ్డి గురించి. మొత్తం ఈ కుంభకోణానికి సూత్రధారి రాజ్ కసిరెడ్డి అని.. హైదరాబాద్ వేదికగా అనేక సిట్టింగులు జరిగాయని.. తాను సైతం ఆ సిట్టింగ్లలో పాల్గొన్నానని.. కానీ తనకు ఆ కుంభకోణంతో సంబంధం లేదని తేల్చి చెప్పారు. అయితే ఇలా విజయసాయిరెడ్డి చెప్పుకొచ్చారో లేదో.. మద్యం కుంభకోణం కేసులో భారీ అరెస్టులు జరిగాయి. ముఖ్యంగా అప్పటి సీఎంఓ అధికారి ధనుంజయ రెడ్డి, ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప అరెస్టయ్యారు.అయితే ఈ రెండో ఛార్జ్ షీట్ లో ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప పాత్ర గురించి ప్రత్యేక దర్యాప్తు బృందం ఆధారాలతో నివేదించినట్లు తెలుస్తోంది. మద్యం డిస్టలరీలతో సమావేశాలు జరిగినప్పుడు నేరుగా అప్పటి సీఎం ఓ అధికారి ధనంజయ రెడ్డి పాల్గొనేవారని.. అలా వచ్చిన ముడుపులలో తన వాటాగా వచ్చిన సొమ్మును సొంత కారులో తరలించేవారు అని.. ఆ సొమ్ముతో హైదరాబాద్ తో పాటు బెంగళూరులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని పక్కా ఆధారాలు సేకరించింది సిట్. మరోవైపు కృష్ణమోహన్ రెడ్డి నేరుగా డిస్టలరీల నుంచి ముడుపులు వసూలు చేసి అంతిమ లబ్ధిదారుడుకు తరలించే వారని.. ఆయన సైతం తన వాటాగా వచ్చిన సొమ్మును వ్యాపారాలకు వినియోగించారని సిట్ గుర్తించింది. బాలాజీ గోవిందప్ప మాత్రం ఒక వ్యూహాత్మకంగా మద్యం కుంభకోణం ద్వారా వచ్చిన సొమ్మును వ్యాపారాలకు మరల్చారని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో తేలింది. అయితే ఈ ముగ్గురికి సంబంధించి ఆధారాలను సీట్ గుర్తించిందని.. వాటితోనే ఈరోజు చార్జ్ షీట్ దాఖలు చేసిందని తెలుస్తోంది.


# శ్రీశైలం ఘాట్ రోడ్డుపై ఢీకొన్న రెండు ఆర్టీసీ బస్సులు

శ్రీశైలం ఘాట్ రోడ్డుపై రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. దాంతో 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పాడింది. దోర్నాల సమీపంలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొనడంతో ప్రయాణీకులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయాలపాలైన డ్రైవర్, ప్రయాణీకులను దోర్నాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగి మూడు గంటలైనా అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో, భారీగా ట్రాఫిక్ జామ్ అయిందని వాహనదారులు మండిపడుతున్నారు.

# సీనియర్లు సైలెంట్...

తిరుపతి, ఆగస్టు 12, ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత కొందరు కీలక నేతలు మౌనంగా ఉండటం పార్టీలో చర్చనీయాంశమైంది. మంత్రివర్గ విస్తరణ జరిగిన తర్వాత అందరూ సైలెంట్ గా మారిపోయారు. అందులోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరులోనూ కీలకమైన నేతలు సైలెంట్ గా ఉండటం పార్టీకి ఇబ్బందికరంగా మారింది. తమకు ఖచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందని భావించిన ఆ నేతలు చివరకు ఛాన్స్ దక్కకపోవడంతో వారంతా నిరాశా నిస్పృహలోనే ఉన్నారని అర్థమవుతుంది. చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు మినహా మరే సందర్భంలో వీరు పెద్దగా కనిపించడం లేదు. అలాగే విపక్షాలు చేసే విమర్శలకు సయితం కౌంటర్లు ఇవ్వడం లేదు. అందులోనూ ముఖ్యంగా మాజీ మంత్రి ఎన్. అమర్ నాథ్ రెడ్డి అస్సలు కనిపించడమే మానేశారు. ఎన్నికలకు ముందు జోరుగా, హుషారుగా కనిపించిన అమర్ నాథ్ రెడ్డి చివరకు సైలెంట్ గా మారారు. 1996లో పుంగనూరు నియోజకవర్గంకి జరిగిన ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. యన 1999లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలై, 2004లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచాడు. ఆయన డీసీసీబీ ఛైర్మన్గా, టీడీపీ పార్టీలో తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడిగా, చిత్తూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా కూడా పని చేశారు.2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పలమనేరు నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. . ఎన్. అమర్ నాథ్ రెడ్డి రాష్ట్ర విభజన అనంతరం 2012లో టీడీపీకి రాజీనామా చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు.తర్వాత జూన్ 2016లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని విడి టీడీపీలో చేరాడు. ఎన్. అమర్ నాథ్ రెడ్డి 2017లో జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ విస్తరణలో భాగంగా 2 ఏప్రిల్ 2017న పరిశ్రమలు, ఆహార శుద్ధి, అగ్రి బిజినెస్, కామర్స్, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖల మంత్రిగా భాధ్యతలు చేపట్టారు. 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్దిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్. వెంకట గౌడ చేతిలో ఓడిపోయారు. 2024లో ఎన్నికల్లో తిరిగి టీడీపీ నుంచి విజయం సాధించారు సామాజికవర్గం పరంగా చూసినా, పార్టీలో ఎన్. అమర్ నాథ్ రెడ్డి కి ఉన్న ట్రాక్ రికార్డును చూసిన తర్వాత ఆయనకే కాదు.. టీడీపీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి గ్యారంటీ అని ఎవరైనా అనుకుంటారు. అందులోనూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి మృతి చెందడంతో రెడ్డి సామాజికవర్గం కోటాలోనూ, సీనియారిటీలోనూ తనకే మంత్రి పదవి దక్కుతుందని ఎన్. అమర్ నాథ్ రెడ్డి ఆశించారు. కానీ కూటమి ప్రభుత్వం కేబినెట్ లో ఆయనకు చోటు దక్కకపోవడంతో ఒకింత అసంతృప్తికి గురయ్యారు. అందుకేనేమో అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో సీనియర్ నేతగా ఉన్న తనకు చోటు దక్కకపోవడంపై ఆయన ఒకింత అసహనం కూడా తన అనుచరుల వద్ద వ్యక్తం చేసినట్లు సమాచారం. మొత్తం మీద ఎన్. అమర్ నాథ్ రెడ్డి సైలెన్స్ మాత్రం పార్టీకి ఇబ్బందికరంగా మారింది.

# మళ్లా పాలిటిక్స్ లోకి వెంకయ్య....?



న్యూఢిల్లీ, ఆగస్టు 12, (న్యూస్ పల్స్) మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు స్థితప్రజ్ఞుడు. బిజెపిలో ట్రబుల్ షూటర్ గా పేరు తెచ్చుకున్నారు. ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేసిన తర్వాత క్రియాశీలక రాజకీయాలు తగ్గించారు వెంకయ్య నాయుడు. అయితే ప్రస్తుతం ఉపరాష్ట్రపతి ఎన్నిక నోటిఫికేషన్ వచ్చిన తరుణంలో.. వెంకయ్య నాయుడు ఢిల్లీలో బిజీగా గడుపుతుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకవైపు ప్రధాని మోదీ తో ఏకాంత సమావేశాలు.. ఆర్ఎస్ఎస్ ముఖ్యులతో భేటీలు.. ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతున్నాయి. కేంద్రంలో మారుతున్న లెక్కలతోనే వెంకయ్య నాయుడు ఎంట్రీ ఇచ్చారన్న ప్రచారం సాగుతోంది. వెంకయ్య నాయుడు రాజకీయాల్లో తిరిగి యాక్టివ్ అవుతారా? ఉపరాష్ట్రపతి పదవిని మరోసారి అందుకుంటారా? లేకుంటే బిజెపి జాతీయ చీఫ్ గా బాధ్యతలు తీసుకుంటారా? అన్న టాక్ అయితే ప్రారంభం అయింది.వెంకయ్య నాయుడు బిజెపిలో సుదీర్ఘకాలం పనిచేశారు. బిజెపి జాతీయ అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు. ఆర్ఎస్ఎస్ నుంచి ప్రారంభమైన వెంకయ్య నాయుడు ప్రస్థానం ఉపరాష్ట్రపతిగా ముగిసింది. అయితే వెంకయ్య నాయుడును భారత రాష్ట్రపతి చేస్తారని అంతా భావించారు. కానీ బిజెపి పెద్దల ఆలోచన వేరేలా సాగింది. గిరిజన మహిళ ద్రౌపది ముర్మును తెరపైకి తెచ్చి రాష్ట్రపతి పీఠంపై కూర్చోబెట్టారు. తద్వారా గిరిజనులతో పాటు మహిళల మనసును గెలిచారు. ద్రౌపది ముర్మ ఎంపిక తో ఒడిస్సాలో బిజెపికి సానుకూలత కనిపించింది. ఆ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి కారణం అయ్యింది. అయితే వెంకయ్య నాయుడు సేవలను బిజెపి ఎలా వాడుకుంటుందోనన్న చర్చ జరిగింది. కానీ గత కొద్ది రోజులుగా రాజకీయాలకు దూరంగా ఉన్నారు వెంకయ్య నాయుడు. అయితే కేంద్రంలో మారిన పరిస్థితుల నేపథ్యంలో వెంకయ్య నాయుడు అవసరం ఏర్పడినట్లు తెలుస్తోంది.బిజెపి జాతీయ అధ్యక్ష పదవి భర్తీకి ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. అయితే అంతకంటే ముందే ఉపరాష్ట్రపతిగా ఉన్న వ్యక్తి రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎంపిక అనివార్యంగా మారింది. అయితే దక్షిణాది రాష్ట్రాలకు చాన్స్ ఇవ్వాలని బిజెపి పెద్దలు భావిస్తున్నారు. కానీ ఈ విషయంలో ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు. ఇటీవల ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకత్వం మధ్య అభిప్రాయ భేదాలు వచ్చాయని ప్రచారం జరుగుతోంది. అందుకే ట్రబుల్ షూటర్ గా పేరు పొందిన వెంకయ్య నాయుడును బిజెపి పెద్దలు పిలిచారని.. ఆ సమస్యకు ఒక పరిష్కార మార్గం చూపించాలని కోరారని.. అందుకే వెంకయ్య నాయుడు వరుసగా భేటీలు జరుపుతున్నారని తెలుస్తోంది. అయితే మరోసారి ఉపరాష్ట్రపతి పదవిని వెంకయ్య నాయుడు తీసుకునే అవకాశం లేదు. దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వాలనుకుంటే.. తమిళనాడుతో పాటు కర్ణాటక నేతల పేర్లను పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. మొన్న మధ్యన బీహార్ ప్రధాని నితీష్ కు ఉపరాష్ట్రపతి పదవి ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు వెంకయ్య నాయుడును పిలిచి చర్చిస్తుండడంతో అసలు ఎంపిక ఎలా ఉంటుందా అన్న ఉత్కంఠ కొనసాగుతోంది.మరోవైపు బిజెపి జాతీయ అధ్యక్ష పదవిని భర్తీ చేయాలని భావిస్తోంది హై కమాండ్. ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం ముగిసింది. పైగా ఆయన కేంద్ర మంత్రి కూడా. బిజెపిలో జోడు పదవులు ఉండకూడదు అన్నది నిబంధన. అందుకే వెంకయ్య నాయుడుకు బిజెపి జాతీయ పగ్గాలు అప్పగిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రధానితో 40 నిమిషాలు భేటీ అయిన వెంకయ్య నాయుడు.. ఆర్ఎస్ఎస్ ముఖ్యులతో సైతం గంట పాటు కీలక చర్చలు జరిపారు. దీంతో వెంకయ్య నాయుడు సేవలను బిజెపి వినియోగించుకుంటుందన్న ప్రచారం పతాక స్థాయికి చేరుకుంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# భారతం...చాణుక్య వ్యూహం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 50% టారిఫ్‌లు విధించాడు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిషేధించాలని ఒత్తిడి చేయడం ద్వారా భారత్‌ను శత్రు దేశంగా చూస్తున్నారనే సంకేతాలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో భారత్ తన సంప్రదాయ బహుముఖ విదేశాంగ విధానాన్ని ఉపయోగిస్తూ, రష్యా, చైనాలతో సంబంధాలను బలోపేతం చేస్తోంది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ రష్యా పర్యటన, ఆగస్టు 31న ప్రధాని నరేంద్ర మోదీ చైనా సందర్శన, కేంద్ర మంత్రులు జైశంకర్, రాజ్‌నాథ్ సింగ్‌ల ఇటీవలి చైనా పర్యటనలు ఈ వ్యూహాత్మక దృక్పథాన్ని సూచిస్తున్నాయి. పంచతంత్ర నీతి ప్రకారం భారత్ అమెరికా శత్రుదేశాలను ఏకం చేస్తోంది.ట్రంప్ భారత్‌పై 50% టారిఫ్‌లు విధించడం, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపాలని ఒత్తిడి చేయడం ద్వారా భారత్?అమెరికా సంబంధాలు గణనీయమైన సవాలును ఎదుర్కొంటున్నాయి. భారత్ రష్యా చమురు కొనుగోళ్లు ఉక్రెయిన్ యుద్ధానికి ఆర్థిక సహాయం చేస్తున్నాయని ట్రంప్ ఆరోపించారు. అయితే, భారత్ ఈ ఆరోపణలను "అన్యాయమైనవి, అసమంజసమైనవి" అని తిరస్కరించింది, రష్యా చమురు కొనుగోళ్లు అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధం కాదని, ఇది జాతీయ ఇంధన భద్రతకు కీలకమని స్పష్టం చేసింది.

2024లో భారత్?అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 190 బిలియన్లు కాగా, ఈ టారిఫ్‌లు 64 బిలియన్ల ఎగుమతులను ప్రభావితం చేయవచ్చని అంచనాఇదిలా ఉంటే ట్రంప్ బ్రిక్స్ దేశాలను (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా) "యాంటీ?అమెరికన్" బ్లాక్‌గా భావిస్తున్నారు, ఇది డాలర్ ఆధిపత్యాన్ని సవాలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిక్స్ సభ్య దేశాలపై అదనంగా 10% టారిఫ్‌లు విధించాలనే ట్రంప్ బెదిరింపు, భారత్‌ను రష్యా, చైనాలతో మరింత చేరువ చేసే అవకాశం ఉంది. ఈ ఒత్తిడి భారత్‌ను తన బహుముఖ విదేశాంగ విధానాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రేరేపిస్తోంది.భారత్?రష్యా సంబంధాలు "సమయ పరీక్షిత, విశ్వసనీయ" భాగస్వామ్యంగా కొనసాగుతున్నాయి. 2023?24 ఆర్థిక సంవత్సరంలో ద్వైపాక్షిక వాణిజ్యం 65.7 బిలియన్ డాలర్లకు చేరింది, ఇందులో రష్యా నుంచి 61.44 బిలియన్ డాలర్ల దిగుమతులు (ప్రధానంగా చమురు) ఉన్నాయి. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ రష్యా పర్యటన, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది చివరలో భారత్ సందర్శనకు సన్నాహాలు చేస్తున్నాయి. ఈ సందర్శనలో ట్రంప్ టారిఫ్‌లు, రష్యా?ఇండియా?చైనా (ఆర్‌ఐసీ) త్రికోణ సహకారం ప్రధాన అంశాలుగా ఉంటాయని భావిస్తున్నారు.

భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగించడం ద్వారా జాతీయ ఇంధన భద్రతను కాపాడుకుంటోంది, ఇది ట్రంప్ ఒత్తిడిని ఎదుర్కొనే వ్యూహంగా కనిపిస్తోంది.2020 గల్వాన్ ఘర్షణ తర్వాత భారత్?చైనా సంబంధాలు ఒడిదొడుకులను ఎదుర్కొన్నప్పటికీ, ఇటీవలి కాలంలో సాధారణీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. 2024 అక్టోబర్‌లో కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ సమావేశమై, సరిహద్దు సమస్యలపై చర్చించేందుకు ప్రత్యేక ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఆగస్టు 31న మోదీ చైనాలోని టియాంజిన్‌లో జరిగే షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీవో) సదస్సుకు హాజరవుతారు,

ఇది ఏడేళ్లలో ఆయన తొలి చైనా సందర్శన. ఈ సందర్శనలో ట్రంప్ టారిఫ్‌లు, ద్వైపాక్షిక వాణిజ్యం, సరిహద్దు సమస్యలు ప్రధాన అంశాలుగా ఉంటాయి. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఆగస్టు 18న భారత్ సందర్శనలో ధోవల్‌తో సరిహద్దు సమస్యలపై చర్చిస్తారని తెలుస్తోంది.

బ్రిక్స్ దేశాలు (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా) గ్లోబల్ సౌత్ దేశాలకు ప్రత్యామ్నాయ ఆర్థిక, రాజకీయ వేదికగా ఉద్భవించాయి. ట్రంప్ బ్రిక్స్‌ను యాంటీ?అమెరికన్ బ్లాక్‌గా ఆరోపిస్తున్నప్పటికీ, భారత్ ఈ సమూహంలో తన పాత్రను బలోపేతం చేస్తోంది. బ్రిక్స్ దేశాలు డాలర్ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయ కరెన్సీలపై చర్చిస్తున్నాయనే ట్రంప్ ఆందోళన, భారత్‌ను ఈ సమూహంలో మరింత చురుకుగా పాల్గొనేలా ప్రేరేపిస్తోంది. అయితే, భారత్ బ్రిక్స్ కరెన్సీ ఆలోచనను ప్రత్యక్షంగా సమర్థించలేదు, దాని బహుముఖ విధానాన్ని కొనసాగిస్తోంది.రష్యా?ఇండియా?చైనా (ఆర్‌ఐసీ) త్రికోణం 1990లలో స్థాపించబడినప్పటికీ, ఇటీవలి ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో దీని పునరుజ్జీవనం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ మూడు దేశాలు అమెరికా ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి,

ఇది వాటిని ఒకదానికొకటి చేరువ చేస్తోంది. మోదీ, పుతిన్, జిన్‌పింగ్ సమావేశం ఎస్‌సీవో సదస్సులో జరిగితే, అమెరికా దూకుడు విధానాలకు చెక్ పెట్టే వ్యూహాత్మక సహకారం ఏర్పడవచ్చు. ఈ త్రికోణం భారత్‌కు రష్యా, చైనాలతో వాణిజ్య, భద్రతా సహకారాన్ని బలోపేతం చేసే అవకాశాన్ని ఇస్తుంది, అదే సమయంలో అమెరికాతో సంబంధాలను సమతుల్యం చేస్తుంది.భారత్ తన "నాన్?అలైన్‌మెంట్" విధానాన్ని కొనసాగిస్తూ, అమెరికా, రష్యా, చైనాలతో సంబంధాలను సమతుల్యం చేస్తోంది. ట్రంప్ ఒత్తిడి ఉన్నప్పటికీ, భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపలేదు, ఇది జాతీయ ఆర్థిక, ఇంధన భద్రతకు కీలకమని పేర్కొంది. ప్రధాని మోదీ రైతులు, చేపల వేటగాళ్లు, డైరీ రైతుల ప్రయోజనాలను రాజీ పడనని స్పష్టం చేశారు, ఇది అమెరికాతో వాణిజ్య ఒప్పందంలో వ్యవసాయ రంగంపై ఒత్తిడిని తిరస్కరించే సంకేతం. ఈ విధానం భారత్ యొక్క స్వాతంత్ర్య దృక్పథాన్ని, జాతీయ ప్రయోజనాలను ప్రతిబింబిస్తుంది.ట్రంప్ టారిఫ్‌లు, భారత్?రష్యా?చైనా సహకారం అమెరికాను ఆందోళనకు గురిచేస్తోంది. భారత్ యొక్క ఎస్‌సీవో, బ్రిక్స్ సదస్సులలో చురుకైన పాత్ర, ఎస్‌సీవో త్రికోణం యొక్క పునరుజ్జీవనం అమెరికా యొక్క ఏకపక్ష విధానాలకు సవాలుగా మారవచ్చు. మాజీ యూఎస్ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ జాన్ బోల్టన్ హెచ్చరించినట్లు, ట్రంప్ టారిఫ్‌లు భారత్‌ను రష్యా, చైనాలతో మరింత చేరువ చేయవచ్చు, ఇది అమెరికా యొక్క ఆసియా వ్యూహానికి వ్యతిరేక ఫలితాలను ఇవ్వవచ్చు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులు



**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 12(ప్రజాబలం)మెదక్ జిల్లా:**మెదక్/అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం నిజాంపేట మండలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఆదర్శం.ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ వ్యాధుల సమూల నిర్మూలనకు శ్రీకారం చుట్టాలి ,పశువులకు వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోండి,నిజాంపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పశువైద్యశాల, ఎంపీడీవో కార్యాలయం, కల్వ కుంట్ల గ్రామంలో అంగన్వాడి ,ప్రాథమిక పాఠశాల, సబ్ సెంటర్, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పనులను పరిశీలించిన కలెక్టర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులు అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం నిజాంపేట మండలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఆదర్శం. అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మంగళవారం నిజాంపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ పశు వైద్యశాలను ఎంపీడీవో కార్యాలయం, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్, సబ్ సెంటర్, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు పురోగతి పనులను పరిశీలించారు,ఈ సందర్భంగా పశు వైద్యశాలలో కలెక్టర్ మాట్లాడి బ్లూ టంగ్ వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రిజిస్టర్లు, నమోదు వివరాలను తనిఖీ చేశారు. వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఎక్కువగా ఉండడంతో, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు,అనంతపురం ఎంపీడీవో కార్యాలన్నీ పరిశీలించి నిజాంపేట మండల అభివృద్ధిపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యా ప్రమాణాలతో పాటు పాఠశాల వసతులు, అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులని కొనియాడారు గణితంలో నిష్ణాతులుగా ఉన్నారని చెప్పారు. సామర్థ్యాలు తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు,అంగన్వాడీ సెంటర్లో పిల్లల పౌష్టికాహారం, ఎత్తు బరువు వివరాలు తెలుసుకుంటూ అంగన్వాడి పిల్లలు నాణ్యమైన పౌష్టిగా హారం అందించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు అంగన్వాడి సెంటర్ నిర్వహణ తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి నిజాంపేట మండలం ఆదర్శంగా నిలుస్తుందని జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన నిర్మించుకుంటే ప్రభుత్వం వెంటనే బిల్లులు జమ చేయడం జరుగుతుంది తెలిపారు ఇందిరమ్మ ఇండ్లు ప్లేసు లేక ఎవరైతే సెలెక్ట్ కాకపోవడం వల్ల ఎల్ టు లిస్టు ద్వారా ప్రభుత్వ నిబంధన మేరకు చర్యలు చేపడతామన్నారు. సబ్ సెంటర్ ను పరిశీలించి రోగులకు మెరుగైన వైద్యశాల అందాలని వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించి సమయపాలనగా విధులకు హాజరుకావాలని సూచించారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకుని జిల్లాలో ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టామని ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ మీరు నిలవ లేకుండా చర్యలు తీసుకోవాలని మలేరియా డెంగ్యూ ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షించుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, రాజిరెడ్డి, వైద్యాధికారులు, సబ్ సెంటర్ సిబ్బంది, అంగన్వాడి పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## కృష్ణా జిల్లాలో యూరియా కొరత రైతుల అందోళన

విజయవాడ కృష్ణా జిల్లాలో యూరియా కొరత ఏర్పడింది. దీంతో రైతులు పలు పిఏసిఎస్ల వద్ద ఆందోళనకు దిగారు. సమస్యను పరిష్కరించాలని, పూర్తి స్థాయిలో యూరియా అందించాలని నినాదాలు చేశారు. అవసరం మేరకు యూరియా సరఫరా రాకపోవడంతో రైతులకు అధికారులు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ముదునూరు పిఏసిఎస్ గోదాము వద్ద రైతులు ఆందోళనకు దిగారు. ఎకరాకు అరకట్ట యూరియా మాత్రమే అందించడంతో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై పిఏసిఎస్ సిఇఒ భరత్ స్పందిస్తూ, 170 టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 70 టన్నులు మాత్రమే వచ్చిందని రైతులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. కొంతమందికి మాత్రమే అందింది కొంతమందికి అందకపోవడంతో నిరసన తెలిపారు. ఎరువులు కావాలని సొసైటీకి వెళితే పాస్పుస్తకం, గుర్తింపు కార్డు కావాలని అడుగుతున్నారని, తమకు గుర్తింపు కార్డు ఇవ్వనందున ఎక్కడ నుంచి తాము తెస్తామని వారు ప్రశ్నించారు. తమకూ యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పులివెందులలో పోలింగ్ తీరును తప్పుపట్టిన వైసీపీ

కడప ఆర్.తుమ్మలపల్లిలో పోలింగ్ కేంద్రం దగ్గర కూటమి నేతలు విందు ఏర్పాటు చేసుకున్నారు. ఎన్నికల సంఘం నిర్వీర్యమైందని వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్లను బెదిరించి ప్రలోభాలకు గురి చేస్తున్నారు. ఏజెంట్లను కూటమి నేతలు తరిమికొడుతున్నారు. పోలింగ్ సక్రమంగా జరిగితే గెలుపు నాదేనని అయన అన్నారు.పోలింగ్ బూత్ల దగ్గరకు ఓటర్లను రానివ్వడంలేదు. ఓటర్లు ధైర్యం చేసి వెళ్తే కర్రలతో కొడుతున్నారని అయన అన్నారు.

## ఎల్బీనగర్ లో గ్యాంగ్ వార్

హైదరాబాద్ ఎల్బీ నగర్ లో విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. శుక్రవారం రోజు జరిగిన ఘటన, అలోస్యంగా వెలుగులోకి వచ్చింది. కొట్టుకున్న వాళ్లంతా అవినాష్ కాలేజి విద్యార్థులు. తరుచు గోడవలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక గ్యాంగ్ పై మరో గ్యాంగ్ దాడి చేసుకొని దృశ్యాలు..సిసి ఫోటేజ్ లో రికార్డ్ అయ్యాయి. గ్యాంగ్ వార్ పై ఎల్బీనగర్ పోలీసులు కేసులు నమోదు చేసారు. మొత్తం 15మందిపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు

## ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలలో సౌర విద్యుత్ ఏర్పాటుకు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 12(ప్రజాబలం)**మెదక్ జిల్లా:మెదక్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలలో సౌర విద్యుత్ ఏర్పాటుకు 3 రోజులలో నివేదిక రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, తూప్రాన్ జయచంద్ర రెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, డిఎం రెడ్ కో రవీందర్ చౌహాన్ లతో కలిసి జిల్లా అధికారులతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలలో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాలు, అన్ని యాజమాన్యాల గురుకులాలలో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని, ఈ మేరకు ప్లాంట్ ఏర్పాటుకు కావలసిన వైశాల్యం, నెలకు విద్యుత్ వినియోగం వంటి వివరాలను నిర్ణీత నమూనాలో పూరించి 3 రోజులలోగా నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కార్యాలయాలలో కాళీ స్థలాల వివరాలను అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## వేములవాడ రూరల్ బిజెపి ఆధ్వర్యంలో హర్ గర్ తిరంగా కార్యక్రమం.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని శుద్ధి చేసి పూలమాల వేయడం జరిగింది.

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి సూచనతో వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం గ్రామంలో స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని శుద్ధి చేసి పూలమాలవేసి అలంకరణ కార్యక్రమాన్ని వేములవాడ రూరల్ బిజెపి అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం రూరల్ మండలంలోని మల్లారం, హనుమాజీపేట, లింగంపల్లి, బొల్లారం గ్రామాలలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ ఆన్లైన్లో వలస పాలన విముక్తి కోసం పోరాడి ప్రాణాలర్పించిన దేశభక్తుల త్యాగాలు వెలకట్టలేని వని అన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం స్వాతంత్రం కొందరి ద్వారానే వచ్చిందనే విధంగా దేశ చరిత్రను వక్రీకరిస్తూ, దేశ సంపదను కొల్లగొట్టి మన సంస్కృతి సాంప్రదాయాలను నాశనం చేసిన ఎడారి మతస్తులు దేశాన్ని అభివృద్ధి పరిచినట్లుగా మన చరిత్రను మార్చి రాసింది ఎవరు ప్రభుత్వమే అని గుర్తు చేశారు. ఈరోజు నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం అభివృద్ధి చెందుతూ 4జి,5జి సేవలతో కాంగ్రెస్ పాలకులు దాచిన చరిత్రను మనం తెలుసుకునే అవకాశం వచ్చిందని తెలిపారు. దేశ యువత మన సంస్కృతి సంప్రదాయాలతో పాటు దేశ చరిత్రను గొప్పదనాన్ని తెలుసుకునే అవసరం ఎంతగానో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, ఉపాధ్యక్షులు లింగంపల్లి కొండయ్య, కార్యదర్శులు ఉమ్మడి శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు నల్ల వెంకటరెడ్డి, లింగంపల్లి రాజు, ఆది జలంధర్, చొప్పరి కరుణాకర్, ఆడెపు విజయ్, కళ్ళెడ నరేష్, కంకణాల రాజు, సాగర్ల నరేష్, లక్కం తిరుపతి, మారం రాజేందర్, సీనియర్ నాయకులు మారుపాక అంజయ్య, గుండెలి వేణు, లింగంపల్లి రవి, లింగంపల్లి అంజయ్య, గోపు ప్రవీణ్, జంకె మధు, గోపు రమేష్, సంక దివాకర్, చింతపంంటి ప్రకాష్, సోషల్ మీడియా కన్వీనర్ చింతకుంట గౌతమ్, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల కట్టడిలో సైబర్ వారియర్స్ బాధ్యత కీలకం

## సైబర్ నేరాలపై జిల్లా ప్రజలలో అవగాహన కలిపించాలి.

## సైబర్ వారియర్స్ కు టి-షర్ట్స్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ వారియర్స్ తో నిర్వహించిన, సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ సైబర్ వారియర్స్ కు టి-షర్ట్ లను అందజేశారు. అనంతరం వివిధ పోలీస్ స్టేషన్ ల నుండి వచ్చిన సైబర్ వారియర్స్ తో మాట్లాడుతూ సైబర్ నేరాల కట్టడికి అవగాహన ఒక్కటే మార్గమని, సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ నేరాలకు సంభందించి, సైబర్ వారియర్స్ కు వచ్చిన ఫోన్ కాల్స్ కు త్వరితగతిన స్పందించి, బాధితులకు కచ్చితత్వంతో కూడిన సమాచారం అందించాలని అన్నారు. సైబర్ వర్టికల్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లాను ముందు వారుసలో ఉంచడానికి కృషి చేయాలని సైబర్ వారియర్స్ కు సుచించారు. పోలీసు స్టేషన్ల వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డ్ లను అందించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు,ఈ సమీక్షలో డి4సి డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రవి కుమార్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సైబర్ సెల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రసాయన పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 12(ప్రజాబలం)మెదక్ జిల్లా:**మెదక్/మంగళవారం ప్రజావాణి హాల్ నందు ఫ్యాక్టరీలు, రసాయన పరిశ్రమల్లో భద్రతపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీతో సమావేశం నిర్వహించారు,గత జూన్ 30 న సంగారెడ్డి జిల్లా, పాశమైలారం లో సంభవించిన అతిపెద్ద విస్ఫోటనాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాక్టరీలు ప్రత్యేకించి రసాయన పరిశ్రమలు, ఔషధ యూనిట్లలో ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో భాగంగా జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలు ఏర్పాటు చేసి, ఆ కమిటీల ద్వారా ఆయా పరిశ్రమలలో భద్రతను తనిఖీ చేసి నివేదికలను సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే.

ఈ అంశం పై మెదక్ జిల్లాలో జిల్లా కలెక్టర్ పరిశ్రమలు,కార్మిక ,కాలుష్య నియంత్రణ మండలి, తదితర సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్మికులు భద్రతపై దృష్టి సారిస్తూ కర్మాగారాలలో పనిచేసే కార్మికుల యొక్క :ఫోన్ నంబర్స్ పూర్తి సమాచారం యాజమాన్యం దగ్గర ఉండాలని, పరిశ్రమలలో పనిచేసే కార్మికులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా, చూడాలని, మత్తు పదార్థాలు వాడుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిన పక్షంలో యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఫ్యాక్టరీల డైరెక్టర్ అంతర్నిర్మిత భద్రతా వ్యవస్థలను అభివృద్ధి చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి కమిటీ ఆయా రసాయనిక పరిశ్రమలు, ఔషధ యూనిట్లను తనిఖీ చేసి నిర్దేశించిన ప్రొఫార్మా లో నివేదిక సమర్పించాలని , ఇదే అంశంపై నివేదిక అందిన తర్వాత తిరిగి సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు ,రసాయనిక, ఔషధ యూనిట్లలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత ఉందని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జై చంద్ర రెడ్డి, జడ్పీ సీఈవో ఎల్లయ్య ,డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మోహన్ బాబు,డైరెక్టర్ ఆఫ్ బాయిలర్స్ శ్రీనివాసరావు, కర్మ గారాల జిల్లా ఉప ప్రధాన అధికారి శ్రీమతి లక్ష్మీ కుమారి, జిల్లా పరిశ్రమల మేనేజర్ ప్రకాష్ రావు జిల్లా అగ్నియాపక శాఖ అధికారి, కాలుష్య నియంత్రణ మండలి, కార్మిక శాఖ అధికారులు,ఇతర సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# డ్రైవర్లకు రోడ్డుభద్రతపై అవగాహన సదస్సు

## నియమాలు పాటించకపోతే ప్రాణాలకు ముప్పు

## బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 12** మందమర్రి పట్టణంలోని టోల్‌గేట్ గెస్ట్‌హౌస్‌లో, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, స్కూల్ బస్ డ్రైవర్లు, ట్రాలీ, ట్రాక్టర్, వ్యాన్ డ్రైవర్లకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ

"ప్రతి డ్రైవర్ సరైన లైసెన్స్ కలిగి ఉండాలి. రోడ్డు నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని. అలాంటి నిర్లక్ష్యం ప్రాణాలను బలితీసుకోవడమే కాకుండా కుటుంబాలను రోడ్డున పడేస్తుందని హెచ్చరించారు. మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ "అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని ఇటీవల బైక్‌లపై అధిక వేగంతో డ్రైవింగ్ చేస్తూ అనేక మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ సమయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ రాజశేఖర్, రామక్రిష్ణపూర్ ఎస్ఐ రాజశేఖర్, సోమగూడెం ఎస్ఐ ఆంజనేయులు, రెండవ ఎస్ఐ శ్రీనివాస్, ఏఎస్ఐలు మిలన్, మజిత్ ఖాన్ మరియు పోలీసులు పాల్గొన్నారు.



# సింగూర్ ప్రాజెక్టుకు జలకళ

## మొదటిసారి ఇన్ ఫ్లో ఐదు వేలు దాటింది



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 12 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా: ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా పుల్కల్ మండల పరిధిలో గల సింగూర్ ప్రాజెక్టు, జలకళతో కళకళలాడుతోంది, గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు, సింగూరు ప్రాజెక్టులోకి వరద పెరిగింది,వరద ప్రవాహంతో మొదటిసారిగా ఇన్ ఫ్లో 5, వేలు దాటింది, కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టు పరిసరలు ఎగువ నుండి వరద ప్రవాహం పెరిగింది, సోమవారం సాయంత్రం ప్రాజెక్టు ఇన్ ఫ్లో 5.170, క్యూసెక్కులు కాగా అవుట్ ఫ్లో 634, క్యూసెక్కులుగా నమోదయింది, ప్రాజెక్టు పూర్తి నీటి నిలువ సామర్థ్యం,29.917, టీఎంసీలు కాగా ప్రస్తుతం21.651, టీఎంసీల నీరు నిల్వ ఉంది, సింగూరు ఎడమ కాలువ ద్వారా 60, క్యూసెక్కులు,తాలేల్మ లిఫ్ట్ ఇరిగేషన్ కు 33, క్యూసెక్కులు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై కి 80, క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 70, క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు, ప్రాజెక్టు ఇరిగేషన్ అధికారులు (ఏఈఈ) స్టాలిన్, తెలిపారు,ఇన్ ఫ్లో పెరుగుతున్న నేపథ్యంలో ప్రాజెక్టు వద్ద అప్రమత్తంగా ఉంటూ, వస్తున్న వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్లు (డిఈఈ) నాగరాజు, తెలిపారు......




# నల్ల బ్యాడ్జిలతో సింగరేణి అధికారుల నిరసన



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 12** సింగరేణి అధికారులకు ఫ్రీ ఎలక్ట్రిసిటీ చార్జెస్, ఐ ఐ టి/ ఐ ఐ ఎం ఫీజ్ రింబర్స్మెంట్ వర్తింపు.అధికారులు దీర్ఘ కాలిక పదోన్నతుల, ఇతర సమస్యల పరిష్కారం లో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ సింగరేణి అధికారుల సంఘం ఇచ్చిన నిరసన కార్యక్రమం నిర్వహణ పిలుపు మేరకు మంగళవారం మందమర్రి ఏరియా లోని అన్ని అండర్ గ్రౌండ్ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు మరియు అన్ని డిపార్ట్మెంట్స్ నందు అధికారులు బ్లాక్ బ్యాడ్జ్ ధరించి నిరసన తెలిపారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి.

## ఉపాధ్యాయులు సంబంధిత సబ్జెక్టు పై అవగాహన కలిగి ఉండాలి.

## మహాత్మ జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ కళాశాల లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆకస్మిక తనిఖీ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పేర్కొన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ అండ్ గర్ల్స్ కాలేజ్ విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్ స్టోర్ రూమ్లలో తిరిగి, స్వయంగా గరిటతో వంటకాలను కలిపి వాటి నాణ్యతను, ల్యాబ్, గ్రంథాలయాన్ని, ఆట స్థలమును పరిశీలించారు. విద్యార్థులతో హాస్టల్లో వసతులు,నాణ్యమైన భోజనం పెడుతున్నారా అని, విద్యార్థులను సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాలయంలోని 9,10, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫిజిక్స్, మాథ్స్, ఎకనామిక్స్, ఇంగ్లీష్ పాఠాలను బోధించి పలు ప్రశ్నలు అడిగి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. కొందరు టీచర్లు విద్యార్థులకు సక్రమంగా పాఠాలు బోధించలేకపోవడం గమనించి, వారికి సూచనలు చేసి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడారు. క్లాస్ రూమ్ కి వెళ్లే ఉపాధ్యాయులు ముందుగా సంబంధిత సబ్జెక్టు పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులకు సక్రమంగా పాఠాలు బోధించాలని ఆయన ఆదేశించారు. దీంతో విద్యార్థులకు సబ్జెక్టు పై పూర్తిస్థాయిలో పట్టు వస్తుందని తెలిపారు. నేను ప్రకారం నాణ్యమైన భోజన విద్యార్థులకు అందించాలని సూచించారు. పాఠశాలకు అవసరమైన 30 బెంచ్ లను ఇతర విద్యాలయం నుండి తెప్పించవలసిందిగా, ప్రతినిత్యం జిల్లా విద్యాధికారి తనిఖీలు నిర్వహించవలసిందిగా డీఈఓ ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్యామల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో యువకుడు మృతి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 12 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** నియోజకవర్గంలోని పుల్కల్ మండల పరిధిలోగల బస్వాపూర్,లో కుటుంబ కలహాలతో విరక్తి చెందిన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బస్వాపూర్ గ్రామానికి చెందిన ఎర్రగొల్ల వెంకటేశం, (30)కు సుమారు ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది, ఇంటి వాకిలి ఊడ్చే విషయంలో, వెంకటేశం తల్లి భార్య రుక్మిణికి,మధ్య వివాదం తలెత్తింది, వెంకటేశం, ఇద్దరికీ సర్ది చెప్పి, బయటకు వెళ్లిపోయాడు, ఈ క్రమంలోనే పురుగుమందు తాగి కాసేపటికి ఇంటికి వచ్చాడు, వాసన రావడంతో భార్య నిలదీయగా, అసలు విషయం చెప్పాడు, వెంటనే కుటుంబ సభ్యులు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు, ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు, పుల్కల్ ఎస్సై విశ్వజన్, తెలిపారు, మృతుడికి కుమార్తె కుమారుడు ఉన్నారు....

## సమాచార హక్కు చట్టం కింద వచ్చిన దరఖాస్తులన్నింటిని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.





**ఆగస్టు 12, 2025- నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:**మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రేపు(బుధవారం) జిల్లాలో రాష్ట్ర సమాచార కమిషన్ బృందం పర్యటన నేపథ్యంలో శాఖల వారీగా ఇప్పటివరకు నమోదైన దరఖాస్తులు, వాటి పరిష్కారం, పెండింగ్ కేసులు తదితర అంశాలను అధికారులు పరిశీలించాలన్నారు. అన్ని శాఖల్లో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (%ూ×ూ%) తప్పనిసరిగా ఉండాలని, 4(1) బి రిజిస్టర్‌ను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. రేపు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం దరఖాస్తులపై కమిషన్ బృందం విచారణ చేపడుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ లీగల్ నోటీసు పంపించిన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**టెలిఫోన్ టాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ అడ్డగోలుగా అసత్యపూరితంగా చేసిన వ్యాఖ్యలపై లీగల్ నోటీస్**

**ఒక కేంద్రమంత్రిగా ఉండి బాధ్యతారాహితంగా మరొక ప్రజా ప్రతినిధిపై అసత్య పూరిత ఆరోపణలు చేయడం దుర్మార్గం**


**కేవలం రాజకీయ ఉనికి కోసమే కేటీఆర్ పైన అసత్యపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని నోటీసులో పేర్కొన్న న్యాయవాదులు**

**తమ క్లైంట్ కి వెంటనే క్షమాపణ చెప్పాలని బండి సంజయ్ కి లీగల్ నోటిలో పేర్కొన్న న్యాయవాదులు**

**భవిష్యత్తులో అడ్డగోలు అసత్య ఆరోపణలు చేయకుండా ఉండాలని డిమాండ్**

**లేకుంటే తదుపరి లీగల్ నోటీస్ తో పాటు చట్టంలో అందుబాటులో ఉన్న క్రిమినల్ చర్యలకు కూడా బండి సంజయ్ బాధ్యుడు అవుతారని హెచ్చరిక**





హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్‌కు లీగల్ నోటీసు పంపారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసును పంపించారు.బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో పేర్కొన్నారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజలలో కేటీఆర్ ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని నోటీసులో ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని న్యాయవాదులు తెలిపారు. టెలిఫోన్ ట్యాపింగ్ ఆరోపణల వలన కేటీఆర్ ప్రతిష్టకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో పాటు ఆ తర్వాత మంత్రిగా కేటీఆర్ అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించారని అయితే బండి సంజయ్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లైంట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకు కూడా ఎలాంటి సాక్షాదారాలు లేవని, ఒక పార్లమెంటు సభ్యుడుగా కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడు పైన అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేయడానికి లీగల్ నోటీసులు న్యాయవాదులు ప్రస్తావించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీసులో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, కేటీఆర్ తరపున బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, కేటీఆర్ మరియు అతని కుటుంబ సభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎటువంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీసులో డిమాండ్ చేశారు. నోటీసు అందిన ఏడు రోజులలోగా ఈ డిమాండ్లను పాటించని పక్షంలో, చట్టపరంగా సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆరోపణల వల్ల కలిగిన నష్టానికి బండి సంజయ్ బాధ్యత వహించాల్సి ఉంటుందని నోటీసులో పేర్కొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**సదాశివపేట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

**విధులకు హాజరు కాని డాక్టర్లపై కలెక్టర్ అసహనం వ్యక్తం**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సదాశివపేట/పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల నాణ్యత,రోగులకు అందిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు,ఉదయం సమయంలో ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కలెక్టర్ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రవేశించి,అక్కడి పరిస్థితులను సమీక్షించారు. తనిఖీ సమయంలో ఉద్యోగుల హాజరు నమోదు రిజిస్టర్ పరిశీలించి,విధులకు హాజరు కాని కొంతమంది డాక్టర్లపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు,విధుల్లో సమయానికి హాజరయ్యేలా సూచనలు చేశారు,వైద్య సిబ్బంది సమయానికి హాజరయ్యేలా బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు,మెడిసిన్ రిజిస్టర్ను పరిశీలించిన కలెక్టర్ రోగులకు ఇవ్వాల్సిన మందుల చీటీని డాక్టర్లు పద్ధతి ప్రకారం కాకుండా తెల్ల కాగితంపై రాసి ఇస్తున్నారని గుర్తించారు అలా రాయడం పారదర్శకత కాదని స్టాండర్డ్ ప్రిస్క్రిప్షన్ ప్యాడ్‌లను ఉపయోగించాలని వైద్యులకు సూచించారు,మందుల సరఫరా,స్టాక్ వివరాలు స్పష్టంగా నమోదు చేసి ఉండాలని ఆదేశించారు,అవసరమైన మందులు నిల్వలో ఉన్నాయా,రోగులకు అందించే ఔషధాల సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని,ఆదేశించారు,ఆసుపత్రిలో పేషెంట్లకు అందిస్తున్న భోజన మెనూ,వంట నాణ్యత, పరిశుభ్రతను ప్రత్యక్షంగా పరిశీలించారు చేశారు,ఆహారం రుచి, నాణ్యతను పరిశీలించి, భోజనం సమయానికి అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు,ఈ సందర్భంగా పేషెంట్లతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు,మందులు సమయానికి అందుతున్నాయా డాక్టర్లు నర్సులు సరైన సమయానికి అందుబాటులో ఉన్నారా శుభ్రత ఆహారం వంటి అంశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించారు,ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిచేయాలని, నిరంతర శుభ్రత పాటించాలని సూచించారు,ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అందుకు ప్రతి వైద్య సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు,పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడుతున్నందున, వారికీ అందిస్తున్న వైద్యసేవల నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా చూడాలని వైద్యులకు ఆదేశించారు,ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి ,మండల పరిషత్ అధికారిణి లక్ష్మి,మునిసిపల్ కమిషనర్ ఉమ,వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం కు గొల్ల కురుమల సమస్యపై వినతి పత్రం

**అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్**



భీమారం ఈరోజు హైదరాబాద్ మినిస్టర్స్ క్వాటర్స్ లో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధి 42 బిసి రిజర్వేషన్లు అమలుపరచాలని సమస్యపై వినతి పత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఇస్తూ ఆయన మాట్లాడుతూ నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత సహకార సంఘాలను విభజన చేసి సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని చిన్నాభిన్నమై వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేయాలని గొర్రెలు మేకలు బర్రెలు 80% సబ్సిడీతో లోన్లు మంజూరు చేయాలని. పాడి పశువులు గొర్రెలు మేకలను అడవిలో మేపుకొనుటకు హక్కులని కల్పించాలని ప్రమాదవశాత్తు మరణించిన జీవాలకు గొర్రెలకు మేకలకు పాడి పశువులకు నష్టపరిహారం ఇవ్వాలని చదువుకున్న యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పాల ఉత్పత్తి అభివృద్ధి చెందడానికి మినీ పాల డైరీలకు 80% సబ్సిడీ ఇవ్వాలని 50 సంవత్సరాలు దాటిన వృద్ధులకి 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు 15 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని బిసి 42% రిజర్వేషన్ త్వరగా అమలుపరచాలని స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచుల మరియు విద్యా ఉద్యోగాల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని మండలానికి ఒక వారసంత నియోజకవర్గానికి ఒక్క కమ్యూనిటీ హాల్ జిల్లాకు ఒక మానస విక్రియ కేంద్రం కేటాయించ లని వినతి పత్రం అందజేశారు అనంతరం బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు సానుకూలంగా స్పందించి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి గొల్ల కురుమల సమస్యలపై తగిన న్యాయం చేస్తామని అన్నారు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు సౌధాని భూమయ్య యాదవ్ ఎం కె రాజేష్ తదితర పాల్గొన్నారు.

## దేశ చరిత్రలోనే ఇంతటి దుర్మార్గమైన ఎన్నికలు ఎప్పుడు జరగలేదు

అన్నమయ్య పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి గుండాలు స్వైరవిహారం చేస్తున్నారని రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే అకేపాటి అమర్ నాథ్ రెడ్డి ఆరోపించారు. వైసీపీ ఏజెంట్ లను పోలీసుల సహకారంతో బూతులోకి పోనియకుండా అడ్డుకుంటున్నారు. ఓట్లు వేయడానికి వచ్చే ఓటర్లను విచ్చక్షణంగా రహితంగా దాడులు చేయడం దూర్మార్గమైన చర్య అని అన్నారు.ఎంపీ అవినాష్ రెడ్డి తో పాటు వైసీపీ నాయకులను అరెస్ట్ చేయడం దారుణం. దేశ చరిత్రలోనే ఇంతటి దుర్మార్గమైన ఎన్నికలు ఎప్పుడు జరగలేదు. జగన్మోహన్ రెడ్డి సొంత అడ్డలో టిడిపి పార్టీని గెలిపించుకునేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడడం దూర్మార్గమైన చర్య. రాష్ట్ర ప్రజలందరూ ఎన్నికలను బహిస్కరించే రోజు వస్తుంది. ఈవియంల ద్వారా టిడిపి అధికారంలోకి రావడం జరిగింది. ఈ ఎన్నికలను వెంటనే రద్దు చేయాలి. మళ్ళీ నోటిఫికేషన్ విడుదల చేయాలి. ప్రశాంతంగా రెండు జెడ్పిటిసి ఎన్నికలు మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేసారు.

## అశ్లీల వీడియోల కేసులో ఇద్దరి అరెస్ట్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 12:**చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లలో షేర్ చేసిన కేసులో మందమర్రికి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. శశిధర్ రెడ్డి తెలిపారు. ఇటువంటి చర్యలపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకుంటుందని పోలీసులు హెచ్చరించారు.

జాతీయ సంస్థ నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లోయిటెడ్ చిల్డ్రన్ (%చీజవీజుజ%) అందించిన సమాచారం ఆధారంగా, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ ఈ కేసును మందమర్రి పోలీసులకు అప్పగించింది. దీనిపై స్పందించిన మందమర్రి ఎస్సై రాజశేఖర్ సైబర్ చట్టం కింద రెండు కేసులు నమోదు చేశారు. అనంతరం, మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. శశిధర్ రెడ్డి దర్యాప్తు చేసి, నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా మీడియాకు వివరాలు వెల్లడించిన ఇన్‌స్పెక్టర్ కె. శశిధర్ రెడ్డి, "నాలుగు గోడల మధ్య కూర్చుని తమ మొబైల్స్‌లో చిన్నారుల అశ్లీల వీడియోలు లేదా ఫోటోలు చూసినా, ఇతరులకు పంపినా ఎవరికీ తెలియదు అనే భ్రమలో చాలామంది ఉంటున్నారు. కానీ, వారికి తెలియకుండానే వారు నేరస్తులుగా మారుతున్నారు. తెలిసి చేసినా, తెలియక చేసినా చట్టం దృష్టిలో ఇటువంటి చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయి" అని స్పష్టం చేశారు.ఇంటర్‌నెట్‌లో చిన్నారుల అశ్లీలతను వెతకడం, షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం లేదా ప్రచారం చేయడం అత్యంత తీవ్రమైన నేరాలు. ఇటువంటి చర్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరిపైనా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ సైబర్ పెట్రోలింగ్ ద్వారా నిఘా ఉంచి, చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు.సమాజంలో చిన్నారుల రక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అశ్లీల విషయాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## గుడుంబా విక్రయాలను అరికట్టాలని ఎక్సైజ్ శాఖకు వినతి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 12** మందమర్రి పట్టణంలో విస్తృతంగా జరుగుతున్న గుడుంబా అమ్మకాలను అరికట్టాలని కోరుతూ మంగళవారం సదా సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి లోని ఎక్సైజ్ కార్యాలయంలో పిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో సధా సేవా ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సంగీ సంతోష్ మాట్లాడుతూ మందమర్రి లో గుడుంభా విక్రయాల వల్ల దొరల బంగ్లా, పాల చెట్టు, ఫిల్టర్ బెడ్ ప్రాంతాల్లో చాలా మంది యువకులు గుడుంభాకు బానిస అయ్యారని అన్నారు. ఇప్పటికీ సుమారు 15 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని దాని వల్ల సంబంధిత కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఎక్సైజ్ శాఖ తనిఖీలను పకడ్బందీగా చేపట్టి గుడుంభా విక్రయాలు అరికట్టాలని విన్నవించారు, ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సుద్దాల జనార్ధన్, మహేందర్, తోట శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా చేయాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేములవాడ- కోరుట్ల ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో.










**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, రుద్రంగి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో యూరియా కొరతతో రైతన్నలు విలవిలలాడుతున్నారు. రైతు వేదికలో పోలీసు బందోబస్తు మధ్య ఒక్కొక్క రైతుకు ఒకటే యూరియా బస్తా పంపిణీ చేస్తున్నారని రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. గంటల తరబడి వ్యవసాయ పనులు మానుకొని ఎదురుచూస్తే 6,7 ఎకరాల భూమి ఉన్న వారికి కూడా ఒకటే యూరియా బస్తా ఇస్తున్నారని, రైతులు వ్యవసాయ అధికారులతో గొడవకు దిగినారు.

రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వేములవాడ-కోరుట్ల ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. యూరియా పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు యూరియా ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగిపోవాలని బి ఆర్ ఎస్ శ్రేణులు డిమాండ్ చేస్తూ, రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అధికారులు, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు యూరియా కొరత లేదని చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్నారని రైతులు అన్నారు. ఇప్పటికైనా రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వేములవాడ భీమేశ్వరాలయంలో 100 వ మంగళవారం వైభవంగా జరుగుతున్న హనుమాన్ చాలీసా పారాయణం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వరాలయంలో ప్రతి మంగళవారం రోజున హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న హనుమాన్ చాలీసా పారాయణం 12-08-2025 మంగళవారం రోజు నాటికి 100 వ మంగళవారం కు చేరినందున, హిందూ ఉత్సవ సమితి నిర్వాహకులు అత్యంత శోభాయమానంగా, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహణకు భారీ ఎత్తున ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా రాజన్న ఆలయం ముందు నుండి భీమేశ్వరాలయం వరకు నగర సంకీర్తన నిర్వహించి, అనంతరం శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి మొదలుకొని రాత్రి 9 గంటల వరకు 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం సామూహికంగా కొనసాగ నున్నట్లు ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు మరియు భక్తులు, ప్రతి మంగళవారం ఇక్కడ జరుగుతున్న పారాయణం లో భాగస్వాములు అవుతున్నామని తమ హర్షం వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చిక్కుల పంపిణీ




**కూకట్పల్లి (ప్రజాబలం) ఆగస్టు 12:** కూకట్పల్లి నియోజకవర్గం లోని ఫతేనగర్ కి చెందిన పొద్దుటూరి నాగమణి కి 65,000చెక్కు, మూసాపేట్ కి చెందిన టీ కే రాజా, కుప్పు స్వామి 60,000 రూపాయల చెక్కు,బాలనగర్ కి చెందిన గుంపు వాసుదేవరావు కి 60,000 చెక్కు. బాలనగర్ కి చెందిన జుబేదా బేగంకి 47,500 చెక్కులు మంజూరైనవి. కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 2,32,500 రూపాయలు మంజూరు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా కూకట్పల్లి నియోజకవర్గం హేమ దుర్గ భవన్ లో గల కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, సునీల్ యాదవ్ ,గోపాల్ చౌదరి, కర్కే నాగరాజ్, సలీం, సోను ,శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకొన్న పోలీసులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 12** మందమర్రి బిజెపి పట్టణ నాయకులను పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్టు చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని పెద్దమ్మ గుడి కూల్చివేత ఘటన జరగగా పెద్దమ్మ గుడి వద్ద కుంకుమార్చనలు నిర్వహించేందుకు మంగళవారం హిందూ సంఘాలు పిలుపునిచ్చిన నేపధ్యంలో కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని సమాచారం మేరకు, మందమర్రి పట్టణ బిజెపి అధ్యక్షులు సప్పిడి నరేష్, ఉపాధ్యక్షులు పోతునూరి రాజేందర్, ఉపాధ్యక్షులు, శనిగరపు శ్రీనివాస్ లను అదుపులోకి తీసుకొని స్టేషన్ కి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## విజయనగరం ఆర్డీవో కార్యాలయంపై అవినీతి ఆరోపణలు

విజయనగరం ఆర్డీవో సీసీ కలెక్షన్ ఏజెంట్ గా పనిచేస్తున్నారంటూ ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సోషల్ మీడియాలో ఆర్డీవో సీసీ సంతోష్ ఆడియో వైరల్ అవుతోంది. ఇటీవలనే పార్వతీపురం మన్యం జిల్లాకి ఆర్డీవో సీసీ బదిలీ అయ్యారు. గజపతినగరం నియోజకవర్గంలో ఓ భూ వివాదం పరిష్కారంలో ఆర్డీవో సీసీ సంతోష్ చక్రం తిప్పారు. వివాదాస్పద భూములకు ఎన్ ఓ సీ ఇచ్చేందుకు భారీగా ముడుపులు ముట్టినట్లు ఆరోపణలు వచ్చాయి. అవినీతిపై ముఖ్యమంత్రి కార్యాలయానికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కి ఫిర్యాదులు అందినట్లు సమాచారం. మొత్తానికి రెవెన్యూ శాఖలో ఆడియో టేపులు కలకలం రేపుతున్నాయి.

## రైతుల కు సరిపోయే విధంగా యూరియా సరఫరా చేయండి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 12** హుజురాబాద్ నియోజకవర్గం లోని ఐదు మండలాల రైతులు యూరియా కొరత వలన ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే రైతులకు సరిపడే యూరియాను సరఫరా చేయాలని రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా యూరియా కొరతతో బాధపడుతున్నారని ఆయన అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గం లో రైతులు యూరియా కోసం పడుతున్న కష్టాలను ప్రస్తావిస్తూ, కెసిఆర్ పాలనలో ఒక్క రైతు కూడా రోడ్డు మీదకు రాలేదని గుర్తు చేశారు. అప్పట్లో నాట్ల సమయంలోనే రైతులకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉండేదని, పదేళ్లలో ఒక్కరోజు కూడా యూరియా కొరత లేకుండా చూసుకున్నారని అన్నారు.ఇప్పుడు మాత్రం కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్ల రైతులు యూరియా కోసం రోడ్లపై నిలబడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నామని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వాస్తవానికి రైతులను ఇబ్బందుల్లోకి నెట్టుతున్నారని ఆరోపించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని, మా హుజురాబాద్ నియోజకవర్గం లో జమ్మికుంట ,వీణవంక ఇల్లందకుంట,హుజురాబాద్ ,కమలాపూర్ మండలల్లో ప్రతి రైతుకు కావలసినంత యూరియా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేపడతానని హెచ్చరించారు.

## సంగారెడ్డిలో అంతర్జాతీయ యువజన దినోత్సవం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/జిల్లా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం భాగంగా వశిష్ట డిగ్రీ కాలేజీలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు,కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ,యువత తమ జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకొని,మంచి నడవడికతో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అలాగే,మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ చురుకైన పాత్ర వహించాలని, అందరూ దీనికి ప్రతిజ్ఞ చేయాలని సూచించారు,ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిద్ధ రెడ్డి, సీడీపీఓ అంజమ్మ, జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ పల్లవి, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరిగితే తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలి

### ప్రతి క్లస్టర్లో అధునాతన పరికరాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి

### ప్రమాదం జరిగిన సమాచారం వెంటనే అన్ని శాఖల అధికారులకు అందించాలి

### పి ప్రావిణ్య జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/పరిశ్రమలలో ప్రమాదాలు జరిగితే తక్షణమే సహాయక చర్యలు ప్రారంభించేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లాలోని హైరిస్క్ కార్మాగారాలలో భద్రతా ప్రమాణాలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై పరిశ్రమలు,కార్మిక శాఖ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఐల తో పాటు మిగిలిన క్లస్టర్లలో ఇక్కడ ప్రమాదం జరిగిన ఆయ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో తక్షణమే స్పందించేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు,జిల్లాలో ఇటీవల జరిగిన సిగాచి పరిశ్రమ విషాదం తర్వాత పరిశ్రమల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో సిగాచి లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు,అన్ని క్లస్టర్లలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రత్యేక బృందాలను 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలన్నారు ప్రమాదం జరిగిందన్న సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద తీవ్రతను తగ్గించడంతోపాటు అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టేలా వివిధ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని హై రిస్క్ కర్మాకారాలు సందర్శించి అంచనా వేసే కమిటీ సభ్యులు ఆయా పరిశ్రమలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన భద్రతా చర్యలు పరిశ్రమ యాజమాన్యం చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు,పరిశ్రమలు సందర్శించిన సమయంలో పరిశ్రమల యాజమాన్యం నుండి కార్మికుల పూర్తి వివరాలు సేకరించి ప్రమాదకర పరిస్థితులపై ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు పరిశ్రమలు ఉన్నాయా అవి పని చేస్తున్నాయా లేదా సరిచూసుకోవాలన్నారు అత్యవసర పరిస్థితులలో చేపట్టాల్సిన ప్రతిస్పందన చర్యలపై కార్మికులకు పరిశ్రమల యాజమాన్యానికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు ప్రమాద నివారణలో భాగంగా సెల్ఫ్ కంప్లైయెన్స్ చెక్లిస్ట్ ను ప్రతి హైరిస్ గా పరిశ్రమలు తప్పనిసరిగా సిద్ధం చేసి చట్టబద్ధ పత్రంగా పరిగణించాలని కలెక్టర్ సూచించారు. ఇందులో ప్లాంట్ లేఅవుట్లు అగ్నిమాపక డ్రాయర్లు నిల్వలో ఉన్న లేదా వినియోగించే రసాయనాల పూర్తి జాబితా ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులకు పరిశ్రమల యజమాన్యాలకు వివిధ శాఖల అధికారులకు సూచించారు,ప్రమాదాలు జరిగిన సమయంలో సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టేందుకు జిల్లాలోని పరిశ్రమలను ప్రత్యేకంగా క్లస్టర్లుగా విభజించి విపత్తు సంసిద్ధత మరియు రక్షణ ప్రణాళికలు సిద్ధం చేయించినట్లు కలెక్టర్ తెలిపారు .

**భద్రత ప్రమాణాల లో రాజీలేదు:**

జిల్లాలోని పరిశ్రమలు అన్ని రకాల భద్రతా ప్రమాణాలు అమలు చేసే విధంగా ఆయా శాఖల అధికారులు రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు భద్రతా తనిఖీ ఒక వేధింపు చర్యకాకుండా కార్మికుల భవిష్యత్తు పరిశ్రమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సిన కార్యక్రమంలో చూడాలని అధికారులకు సూచించారు యజమాన్యాలు అనవసరంగా వేధించద్దని కలెక్టర్ సూచించారు చిన్నచిన్న పెట్టుబడులతో అంతర్నిర్మిత భద్రతా వ్యవస్థలను అభివృద్ధి చేస్తే ప్రామాణాస్తం తగ్గించవచ్చని ఆమె అన్నారు. అన్ని పరిశ్రమలలో పేలుడు ఉపశమన పానెల్ లు భద్రత ఉపశమన వాల్వులు రియాక్టర్లకు పగిలిపోయే డిస్కు వంటి లోపాలను వెంటనే సరి చేయాలని యజమాన్యాలను ఆదేశించారు .

**రెండు నెలల్లో తనిఖీ ప్రక్రియ పూర్తి:**

జిల్లా స్థాయి కమిటీలు వెంటనే షెడ్యూలు ప్రకారం తనిఖీలు ప్రారంభించి రెండు నెలలు మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. తనిఖీల్లో గుర్తించిన లోపాలను వెంటనే పరిష్కరించేలా పరిశ్రమల యాజమాన్యంతో సమన్వయం కొనసాగుతుందన్నారు. ఈ సెన్సిటైజేషన్ డ్రైవ్ కేవలం తనిఖీ మాత్రమే కాకుండా పరిశ్రమలో భద్రత సంస్కృతిని పెంపొందించడం లక్ష్యంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు,అన్ని పరిశ్రమలు సీసీటీవీలో తప్పనిసరి: ఎస్పీ పరతోష్ పంకజ్,జిల్లాలోని అన్ని పరిశ్రమలలో సీసీటీవీలో నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ పరతోష్ పంకజ్ పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు పరిశ్రమల భద్రతలో సిసి టీవీ నిగా కీలకమైన ప్రతి ముఖ్యమైన ప్రదేశంలో కేవలం సక్రమంగా పనిచేయాలన్నారు చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా ఫుటేజ్ లో నిల్వ చేయడం ద్వారా ప్రమాదా నివారణ దర్యాప్తులో ఇది సహాయపడుతుందన్నారు,ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కె. గౌరీ శంకర్,జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,తెలంగాణ ఫ్యాక్టరీల డైరెక్టర్ వై. మోహన్ బాబు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి తుల్జా నాయక్ ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల,కవ్వాల్ లోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలను మండల తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి తో కలిసి సందర్శించి తరగతి గదులు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, హాజరు పట్టికలు, మూత్రశాలలు,పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మెనూ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వంట చేసేవారు శుభ్రత పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యా బోధన చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు వివరించి ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరచుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, బడి వయసు గల పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలు తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని, పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించాలని తెలిపారు.జన్నారం ప్రభుత్వ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలకు ప్రహరీగోడ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని గృహ నిర్బంధంలో పెట్టడం ఫ్యాసిజమే..

## బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్



**హైదరాబాద్ ఆగస్టు 12(ప్రజాబలం ప్రతినిధి):** నిన్నటి బీఆర్ఎస్ పరిపాలనలో, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎక్కువైనా ఉద్యమం జరిగితే, ఆ ఉద్యమంతో అనుసంధానమైన జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని గృహ నిర్బంధంలో పెట్టడం ఫ్యాసిజమేనని భారతీయ జనతా పార్టీ కఠినంగా ఖండిస్తోందని బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ పేర్కొన్నారు.మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు వివిధ రకాల కార్యక్రమాలు తలపెట్టడం సహజం. ప్రజలు ఇక్కట్లపై, ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించడం నాయకుల బాధ్యత.అయితే ఇక్కడ అర్థంపర్థం లేకుండా, ఆలోచన లేకుండా పోలీసులు మితిమీరి అధికార దుర్వినియోగానికి పాల్పడటం దుర్మార్గ వైఖరి అని విమర్శించారు.. ఇదే పరిస్థితి బీఆర్ఎస్ పాలనలోనూ జరిగింది, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలోనూ కొనసాగుతోంది.గత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం కాలం నుంచి ఇప్పటివరకూ, ముఖ్యంగా ఐఏఎస్, ఐపీఎస్ ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు మరియు ఇతర ప్రభుత్వ అధికారులు నాయకుల అడుగులకు మడుగులొత్తడం, నాయకుల సూచనలతో అనేక తప్పిదాలు చేయడం, అందువల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం కలగడం, కుంభకోణాలు వెలుగులోకి రావడం జరుగుతోంది. అందులో భాగంగానే వివిధ కేసుల్లో విచారణను ఎదుర్కొంటున్నారు.ఈ పరిస్థితి భారతదేశంలో, ప్రత్యేకించి మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే కనిపిస్తోంది.ప్రభుత్వాలు మారుతూనే ఉంటాయి, కానీ ప్రభుత్వ వ్యవస్థ నిలకడగా ఉండాలి. అయితే, ఇలాంటి వైనం కారణంగా ఉన్నతాధికారుల అవినీతి వల్ల వివిధ కేసుల్లో విచారణలు జరుగుతున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో, రాజకీయ పార్టీ అధ్యక్షులను అరెస్ట్ చేయడం తీవ్రమైన సమస్య గా ఆయన అభివర్ణించారు.. భారతీయ జనతా పార్టీ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది.ఇప్పటికైనా ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల విధానాలు, పద్ధతులు మార్చుకోవాలి. తప్పిదాలకు పాల్పడటం వల్లే విచారణలు ఎదుర్కోవాల్సి వస్తున్నది.ఇందిరా గాంధీ కాలం నుంచి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ పార్టీ తన పాలనను ప్రజాస్వామ్యానికి మేలు చేశామని, ప్రజాస్వామ్యం వెల్లివిరిసిందని వాదిస్తూనే ఉంది. కానీ వాస్తవం ఏమిటంటే, ఇటీవలి కాలంలో అనేక రాష్ట్రాల్లో వరుస ఓటములను తట్టుకోలేక, జీర్ణించుకోలేక... కాంగ్రెస్ నాయకత్వంపైనే ప్రశ్నలు, అసమర్థత, అవినీతి ఆరోపణలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్‌పై దాడులు చేయడం, అభాండాలు మోపడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. రాజనారాయణ చేతిలో ఇందిరా గాంధీ ఘోర ఓటమి తర్వాత, ఆ ఓటమిని తట్టుకోలేక ఎమర్జెన్సీ విధించిన చరిత్ర మనకు తెలిసిందే. ఇందిరాగాంధీ అడుగుజాడల్లోనే రాహుల్ గాంధీ కూడా ఇలాంటి మార్గంలో నడుస్తున్నారు.వరుస ఓటములను, పరాభావాలను తట్టుకోలేని కాంగ్రెస్ నాయకత్వం ఎన్నికల కమిషన్ పై దాడులు నిర్వహిస్తోంది. ప్రజాస్వామ్యం మీద వారికి నమ్మకం లేదు, న్యాయవ్యవస్థ, రాజ్యాంగ సంస్థలపై కూడా వారికి గౌరవం అంతకంటే లేదు. కాంగ్రెస్ పార్టీ ఓడిపోగానే ఓటు చోరీ గురించి మాట్లాడుతోంది. మరి కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో జరుగుతున్న ఖజానా చోరీపై ఎందుకు మాట్లాడటం లేదు? అని ప్రశ్నించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనే ప్రక్రియ ప్రతి ఎన్నికకు ముందే జరుగుతుంది. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కును వినియోగించుకోవడానికి అర్హత పొందుతారు. ఈ ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలు, బ్లాక్, మండల్, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో సమన్వయంతో సమావేశాలు నిర్వహించి, అభ్యంతరాలు, సూచనలు సేకరించి, సలహాలు పాటిస్తూ, చివరగా ఫైనల్ డ్రాఫ్ట్ రూపొందిస్తారు.ఇలాంటి సాంప్రదాయ ప్రక్రియను మొద్దు నిద్ర పోతున్న కాంగ్రెస్ నాయకత్వం, అవగాహన లోపించిన నేతృత్వం, ఓడిపోతామని ముందే తెలిసిన అధినాయకత్వం కారణాలు వెతుకుతూ దుష్ప్రచారం చేస్తూ బురదచల్లడం కోసం 'ఓటు చోరీ' పేరుతో మాట్లాడే విషయాన్ని దేశమంతా అర్థం చేసుకున్నారన్నారు.. బిహార్ లో మరోసారి ఓటమి పాలవడం ఖాయమని తెలిసి.. ఇండీ కూటమికి ఇక భవిష్యత్తు లేదని తెలుసుకుని ఓటుచోరీ గురించి డ్రామా చేస్తున్నారు.ఈ డ్రామాలో భాగంగా ఇక్కడి ముఖ్యమంత్రి కూడా 'ఓటు చోరీ గురించి మాట్లాడటం, 'ప్రజల్లోకి వెళ్లాం' అంటూ మాట్లాడుతున్నారు. కానీ 'రేవంత్ రెడ్డి పాలనలో ఖజానా చోరీ, కుంభకోణాలు రోజురోజుకూ బయటపడుతున్నాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఖజానా చోరీ అంశంపై దృష్టి పెట్టాలి.ఈవీఎంలు, బ్యాలెట్ పేపర్లపై తప్పుడు ఆరోపణలు చేయడం ద్వారా ప్రజలను గందరగోళంలో పడేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కుంభకోణాలు, కుట్రలు, కపట నాటకాలకు పేరుపొందిన పార్టీ.రాష్ట్రంలో స్వయంగా ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే తనకు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చారని.. అది నెరవేర్చలేదని మాట్లాడుతున్నారు. మరి రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, అనేక పథకాల పేరిట మభ్యపెట్టి.. అధికారంలోకి వచ్చాక వంచిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలను జాప్యం చేయడం, కాలాపన చేయడం జరుగుతోంది. మరి వీటిగురించి ఎందుకు మాట్లాడటం లేదు?కాంగ్రెస్ అధిష్టానం హామీలపై మాత్రమే మాటలకే పరిమితమై, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని ప్రజలకు స్పష్టంగా తెలుస్తోందన్నారు.



## రానున్న మూడు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 12 ( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా: మర్పల్లి / మండలంలోని ప్రజలు రానున్న మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మర్పల్లి మండల్ బి ఆర్ ఎస్ మండలప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు భారీ వర్షాలకు కాలువలు వాగులు పొంగి పొర్లుతాయి కాబట్టి రైతులు గొర్రెల కాపరులు పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు

# తిరుమల వెంకటస్వామి రచించిన 'కవితావిక' గ్రంథావిష్కరణ




**ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ ఆగస్టు 12 శ్రీమాసన ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో లోని చిక్కడ్ పల్లి త్యాగరాయ గాన సభలోని కళా లలిత కళావేదికలో ప్రముఖ రచయిత తిరుమల వెంకటస్వామి రచించిన 'కవితావిక' గ్రంథాన్ని ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు ఆవిష్కరించారు. %వవ% కార్యక్రమం లో రఘు శ్రీ ,ఆచార్య పివి ఉమాశశి, బైసా దేవదాస్, రేలంగి, కృత్తికర్త టీవీ స్వామి ,శృతి శ్రీకర్త ఆచార్య కొల్లూరి మధు జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# వెంకన్న లడ్డులో ఆధ్యాత్మిక శక్తి ..



**ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ ,ఆగస్టు 12 తిరుపతి వెంకన్న లడ్డు రుచికరమైన తీపి పదార్థమే కాదు ఆధ్యాత్మిక శక్తి నిగూఢమైన దైవ పదార్థంగా భావించవచ్చు. ప్రతిరోజు మూడున్నర లక్షల లడ్డూలు తయారు చేస్తారు . ముడి సరుకుల సేకరణ దగ్గర నుంచి తయారీ వరకు అనేక జాగ్రత్తలు తీసుకుంటారు. అత్యంత నాణ్యత, రుచిగా ఉండే లడ్డు ప్రసాదాన్ని పన్నెండు గంటల ఉపవాసం తర్వాత తిని బ్లడ్ షుగర్ పరిశీలించినప్పుడు ఆశ్చర్యకరమైన ఫలితాలు వచ్చాయని తెలిసింది. డ్రైఫ్రూట్స్, బెషన్, ఆవు నెయ్యి వాడకం కారణంగా ఆరోగ్య ప్రదాయినే అని తేలిందట. పురాతన దేవాలయాల వద్ద ప్రసాదాలు అందుకే మహిమాన్వితంగా ఉంటాయని భక్తులు చెబుతుంటారు. 322 సంవత్సరాల క్రితం 1715 ఆగస్టు రెండవ తేదీన శ్రీ వేంకటేశ్వర స్వామికి నైవేద్యంగా లడ్డూ ప్రసాదాన్ని ప్రవేశపెట్టారు.2009 లో ఈ లడ్డూకు పేటెంట్ హక్కులు కూడా సంక్రమించాయి.

# ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ కంపెనీలో బ్లాస్ట్

### సదానందం అనే కార్మికుడు దుర్మరణం

### వరుస ప్రమాదాలపై కార్మికుల్లో తీవ్ర ఆందోళన

### దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య వెల్లడి

### రెండు కోట్ల ఎక్స్ గ్రేషియాతో పాటు ఒక ఉద్యోగానికి బిజెపి డిమాండ్

**యాదగిరిగుట్ట, ఆగస్టు 12 ప్రజాబలం ప్రతినిధి::** యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు లోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ కంపెనీలో మంగళవారం ఉదయం జరిగిన ప్రమాదంలో సదానందం అనే కార్మికుడు మృతి చెందాడు. స్టీమ్ పైప్ లైన్ ఓపెన్ చేసే సమయంలో అది పగిలి కార్మికుడి తలకు బలంగా గాయం కావడంతో మృతి చెందాడు. ఈ ప్రమాదం పట్ల ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు .భువనగిరి ఏరియా ఆసుపత్రికి వెళ్లి సదానందం మృతదేహానికి నివాళులు అర్పించి ...ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుని కుటుంబాన్ని కంపెనీ అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కంపెనీలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని.. ప్రమాదంపై దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.కాలం చెల్లిన యంత్రాల స్థానంలో ప్రమాద రహితంగా ఉండే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సురక్షిత యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని , వారం రోజులపాటు యంత్రాల నాణ్యత ను,పనితీరును ,సమర్థతను , సురక్షిత మేన అని మదింపు చేసుకోవాలని కంపెనీకి సూచించారు.. గోదావరి ఖనికి చెందిన సదానందం 25 సంవత్సరాల క్రితం ఇక్కడకు వచ్చి ఆలేరులో స్థిరపడి కంపెనీలో సీనియర్ కార్మికుడిగా పని చేస్తున్నాడు. కంపెనీలో తరచూ




ప్రమాదాలు జరుగుతుండడంతో అందులో పని చేస్తున్న కార్మికుల తో పాటు... కార్మికుల కుటుంబాలు, స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు.

రూ 2కోట్ల ఎక్స్ గ్రేషియా కై బిజెపి డిమాండ్

బాధిత కార్మికుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం తో పాటు రూ రెండు కోట్ల నష్టపరిహారం చెల్లించాలని జిల్లా బిజెపి డిమాండ్ చేసింది. సమాచారం తెలిసిన వెంటనే జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ హుటాహుటిన కృతదేహాన్ని సందర్శించి కందుకూరు లోని కంపెనీలో ప్రమాదస్థలాన్ని పరిశీలించారు. కంపెనీ యాజమాన్యం కార్మికుల బాధ్యతను గాలికి వదిలేసిందని ధీల్లీ కారణంగానే నిర్లక్ష్యం కారణంగానే వరుస ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఉన్నత స్థాయి దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఆయన వెంట బిజెపి నాయకులు కాదూరి అచ్చయ్య, గుంటుపల్లి సత్యం ,కర్రె ప్రవీణ్ ,మహేష్, మందోజు నరేష్ ,గోపగాని ప్రసాద్, సురేష్ ,బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

# రాజన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్ కు 5,00,116 రూపాయల విరాళం.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి నిత్య అన్నదాన ట్రస్ట్ కు జగిత్యాల జిల్లా వాస్తవ్యులు ముస్కు కార్తీక్ రెడ్డి - సుష్మ దంపతులు, తమ పిల్లల పేర్లపై - ఆరుష్%ఆ% కియాన్, మంగళవారం రోజున శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని, రాజన్న భక్తులకు ప్రతిరోజు ఉచిత అన్నదానం చేపడుతున్న నిత్య అన్నదాన ట్రస్ట్ కు 5,00,116/- రూపాయలను విరాళంగా అందజేశారు.

ఈ సందర్భంగా వారు రాజన్న ఆలయ ఈవో రాధాబాయి కి చెక్కును అధికారికంగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్, పర్యవేక్షకుడు జి. శ్రీనివాస్ శర్మ, ప్రోటోకాల్ విభాగం సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ నియోజకవర్గంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు

## అల్పపీడన ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు








**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 12 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అల్పపీడన ప్రభావంతో గత నాలుగు రోజులుగా అందోల్ నియోజకవర్గం లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి, ఎడతెరిపి లేని వానలతో అనేక ప్రాంతాల్లో జనజీవనం స్తంభించింది, రోజంతా వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది, పంట చేనులు నీట మునిగిపోతున్నాయి, రహదారులు దెబ్బతిన్నాయి, ప్రధానంగా ఆందోల్ నియోజకవర్గం లో కురుస్తున్న భారీ వర్షాలకు, వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి, చెరువులు కుంటలు మత్తడి దుంకుతున్నాయి, పలుచోట్ల రోడ్డు తెగిపోయి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు, గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు, రాయికోడ్, మండలం యూసుఫ్ పూర్, వద్ద ఉన్న పిట్ట వాగు బ్రిడ్జి పైనుంచి వరద ప్రవహిస్తుండడంతో, ఇరు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది, పిట్ట వాగు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు, ప్రజలను మండల తహసిల్దార్ ఆశాజ్యోతి, ప్రజలను అప్రమత్తం చేశారు, చెరువు కట్టల పై ప్రత్యేక దృష్టి సారించాలని, కింది స్థాయి అధికారులను ఆదేశించారు, గ్రామాలలో పాత ఇండ్లలో నివాసం ఉంటున్న వారిని, వెంటనే ఖాళీ చేయించాలని సూచించారు, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలని కోరారు, చెరువులు కుంటల వద్దకు ఎవరు వెళ్ల వద్దని కోరారు, పిట్ట వాగు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో, రాయికోడ్ పోలీసులు అప్రమత్తమయ్యారు, వాగు వద్ద పోలీసులు సూచన బోర్డును ఏర్పాటు చేసి, అనంతరం గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ అవగాహన కల్పించారు,

# మణికొండ మున్సిపాలిటీ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

## శివాలయం నిర్వాహకులు ప్రహరీగోడ పటిష్ట పరచాలి.







Bharatha Rashtra Samithi
Manikonda Municipality, Gandipet Mandal, R.R.District

Dated the 12th Aug 2025
To
The Commissioner,
Manikonda Municipality,
Manikonda – 500089.

Sir,
Sub: - Heavy to heavy downpours effecting Manikonda Municipality – Precautionary and relief measures – Request – Regarding.
...
You are very much aware that the recent heavy to heavy downpours due to cloud burst/Climate change has caused lot of inconvenience to the residents of Manikonda especially collapsing of retaining wall of Lord Shiva Temple, Puppalaguda causing severe damage to nearby houses. In this connection it is to bring to your kind notice that as per the Weather Reports, it was informed that again these heavy rains will continue in the coming days. In view of this, there is an absolute necessity to take precautionary measures to protect the houses under Shivalayam, Puppalaguda, where the retaining wall looks to be in danger state. Hence, we demand that

1. Issue notice, if not issued, to the temple authorities for immediate strengthening of the retaining wall which is in danger state.
2. Extend immediate financial assistance including for construction of a house to the residents of the house who lost everything with the collapse of the retaining wall.
3. Taking precautionary measures in view of the possible heavy downpours to save the rest of the houses under the retaining wall of the temple.

A line in reply will be highly appreciated or otherwise we seek the information on the action taken through RTI please.

Thanking you,
Yours Sincerely,

(GUTTAMEDI NARENDER)
General Secretary

(K.DHANRAJ)
Working President

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 12 ఆగస్టు 2025**మణికొండ మున్సిపాలిటీ పరిధిలో మేఘాల విస్ఫోటనం వలన ఉరుములతో కూడిన భారీ వర్షపాతం నమోదు కావడం అందుకు తగ్గట్టు డ్రైనేజ్ సదుపాయం లేనందువలన స్థానిక ప్రజానీకం ఎంతో ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవడం సర్వ సాధారణ విషయం కాగా, స్థానికంగా ప్రఖ్యాతి గాంచిన శివాలయం ప్రహరీగోడ పటిష్టమైన స్థాయిలో లేక పోవడం వలన కూలడం, పరిణామంగా 4 ఇండ్లు నేలమట్టం కావడం, అట్టి కుటుంబీకులు కట్టు బట్టలతో బయట పడడం కావున వారికి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని, ఇండ్లు కట్టుకోవడానికి సహాయ సహకారాలు అందించాలని భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు డిమాండ్ చేస్తూ ఇందు నిమిత్తం ఆలయ నిర్వాహకులు చేపట్టిన చర్యలు ఏమిటో సంబంధిత ఎండోమెంట్ అధికారులు తెలుసు కోవాలని మరియు ప్రహరీగోడ కూలడంపై ఉన్నత స్థాయి అధికారులు చేపట్టిన చర్యలు ప్రజలకు తెలుపాలని, వాతావరణ శాఖ అధికారులు జారీచేసిన హెచ్చరికల ప్రకారం మళ్లీ వర్ష సూచనలు ఉన్నవి కావున లుక లుకగా మారిన మిగిలిన ఆలయ ప్రహరీగోడ వర్ష ప్రభావం వలన మళ్ళీ కుల వచ్చుని అందుకు సంబంధించి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆలయ నిర్వాహకులకి మున్సిపల్ అధికారులు ఏమైనా నోటీసులు జారీచేశారా లేక తమకు ఏమి పట్టనట్లు ఎప్పటి మాదిరి నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉన్నారా ప్రజలకు తెలియ పరచ వలసిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉన్నదని, ఈ విషయమై స్థానికంగా ఆలయ ప్రహరీ గోడవారిగా ఇంకా మిగిలి ఉన్న ఇంటి వారికి కూడా భద్రత కల్పిస్తూ కష్ట నష్టాలు జరుగకుండా చూడాలిసిన బాధ్యత ఆలయానికి సంబంధించిన నిర్వాహకులకు మరియు అట్టి విషయమై పర్యవేక్షణ గావించడం మున్సిపల్ అధికారులపై ఉన్నదని, ఇందు నిమిత్తమై సంబంధిత ఆలయ నిర్వాహకులు ప్రహరీ గోడ పటిష్టముగా కట్టడం చేపట్టాలని, ఇల్లు కోల్పోయిన వారికి నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ మునిసిపల్ కమిషనర్ అందుబాటులో లేని కారణముగా మునిసిపల్ అధికారి మేనేజర్ శ్రీధర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, బాబు రావు, బండమీది మల్లేష్, సుమన్, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, భాను చందర్, షేక్ ఆరిఫ్, సుమనళిని, చెరుకూరి బాలాజీ, సాయి తేజ తది తరులు కలరు.

# ఈనెల 14న జరిగే యాదవ రెజింగ్ లా రాజ్ కలశ యాత్రను జయప్రదం చేయండి

## మేకల మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి ఆగస్టు 12 (ప్రజాబలం)** అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన యాదవ రెజింగ్ లా కలశ యాత్ర ఈనెల 13వ తారీకు ఖమ్మం జిల్లాలోకి చేరుకుంటుందని, 14వ తారీఖు గురువారం నాడు ఎన్టీఆర్ సర్కిల్, ఖమ్మం నుండి యాత్ర బయలుదేరుతుందని, పెద్ద ఎత్తున యాదవులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయ వలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మంగళవారం నాడు జరిగిన మండల యాదవ నాయకుల ముఖ్య సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ యాదవ రెజింగ్ లా కలశ యాత్ర 13వ తారీకు సూర్యాపేట నుండి ఖమ్మం జిల్లాలోకి ప్రవేశిస్తుందని, నాయకన్ గూడెం, కూసుమంచి, తల్లంపాడు మీదుగా ఖమ్మం చేరుకుని, ఖమ్మంలో భారీ ర్యాలీ కార్యక్రమం చేపట్టి, 14వ తారీఖున ఎన్టీఆర్ సర్కిల్ నుండి రఘునాధపాలెం మండలం బల్లేపల్లి, మంచుకొండ, బూడిదంపాడు, కామేపల్లి మండలం పండితాపురం, ముచ్చర్ల %ఇ% రోడ్డు, కొత్త లింగాల , గోవింద్రాల పొన్నెకల్లు మీదుగా మహ–బాద్ జిల్లా డోర్నకల్ కు చేరుకుంటుందని రూట్ మ్యాప్ ను వివరించారు ఈ యాత్ర కార్యక్రమంలో మండలాల నుండి పెద్ద ఎత్తున యాదవులు కోలాట నృత్యాలతో, మన సంస్కృతి సాంప్రదాయాన్ని చాటుకుంటూ యాత్రలో పాల్గొనాలని మల్లి బాబు యాదవ్ తెలిపారు. దేశాన్ని పరిపాలిస్తున్న ప్రభుత్వాలు బీసీలలో అధిక జనాభా కలిగిన యాదవులను, యాదవుల త్యాగాలను, బలిదానాలను విస్మరిస్తున్నాయని, దానిలో భాగంగా 1962 – 65 వరకు జరిగిన భారత్ చైనా యుద్ధంలో అహీర్ రెజిమెంట్ ( యాదవ రెజిమెంట్ ) తరపున యాదవులు పాల్గొని చైనా వారిని దీటుగా ఎదుర్కొని, భారత భూభాగాన్ని ఆక్రమించకుండా అడ్డుకోవడం జరిగిందని, ఈ యుద్ధంలో 114 మంది యాదవులు ప్రాణత్యాగం చేశారని, ఆ త్యాగాలకు గుర్తింపు లేకుండా, అంతేకాకుండా ఆ రెజిమెంట్ ను రద్దు చేయడం జరిగిందని, దీనికి నిరసనగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13న బీహార్ లోని పాట్నా నుండి భారీ ఎత్తున అన్ని రాష్ట్రాల గుండా లక్ష కిలోమీటర్లు యాత్ర కార్యక్రమం నిర్వహించబడిందని, దీనివలన అన్ని రాష్ట్రాలలోని యాదవులు చైతన్యం కూడా జరుగుతుందని, రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల యాదవ సంఘం నాయకులు జక్కుల బ్రహ్మయ్య, మంద నాగేశ్వరరావు, మేకల అశోక్, ఎర్రగడ్డ చంద్రయ్య చింతల వెంకయ్య అరి పిన్ని అశోక్,మేకల మహేష్ బాబు, అరవ లాల్ కృష్ణ అల్లిక బక్కయ్య కేతబోయిన రాంబాబు సత్తి వీరబాబు, చింతల చిన్న వెంకయ్య అర్వ సత్యం అర్వ బాబు,అర్వ సోమయ్య,కేతబోయిన వెంకటేశ్వర్లు,పొన్నేకల్ వెంకన్న, అర్వ నాగరాజు,కంపసాటి ఉపేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు

# వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా.. బాలానగర్ పోలీసుల శాంతి సమావేశం..



**కూకట్పల్లి (ప్రజాబలం) ఆగస్టు 12 :** వినాయక చవితి నవరాత్రులు సమీపిస్తున్న వేళ శాంతి భద్రతల పరిరక్షణకు బాలానగర్ పోలీసులు సిద్ధమవుతున్నారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు భద్రతా ఏర్పాట్లపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈసారి నవరాత్రుల సందర్భంగా మండపాల సంఖ్య పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని, అన్ని కమిటీలను ముందుగానే అప్రమత్తం చేస్తూ సీఐ, డిఐ సక్రమ్ స్వయంగా భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

ఈ నేపథ్యంలో బాలానగర్ సీఐ నర్సింహా రాజు అధ్యక్షతన ముందస్తు వినాయక చవితి శాంతి సమావేశం వివిధ మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు తోకలసి నిర్వహించారు. ఈ సమావేశంలో, వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, నిర్వాహకులు, ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలని, ముఖ్యంగా మండపాల నిర్వాహకులు పోలీసులతో సహకరించాలని సీఐ నర్సింహా రాజు కోరారు. ముఖ్యంగా మండపాల ఎత్తు, పొడవు, వెడల్పు, విగ్రహాల పూర్తి సైజును పోలీసులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ అన్ని మండపాల నిర్వాహకులు పోలీస్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు. విద్యుత్ పనులను అనుభవజ్ఞులైన ఇంజినీర్లచే నిర్వహించాల్సిందిగా, షార్ట్ సర్క్యూట్ల నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మండపల వద్ద నూనె దీపాలు వెలిగించినపుడు ఎలాంటి ప్రమాదం జరగకుండా.. అవసరమైన ఏర్పాట్లు ఉంచాలని సూచించారు. మండపాల వద్ద ఎలాంటి పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలు, జూదం, డీజే సిస్టమ్‌లు వాడరాదని, తప్పనిసరిగా సీసీటీవి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం డిఐ సక్రమ్ మాట్లాడుతూ ప్రజలకు, మండపాల నిర్వాహకులకు కొన్ని సూచనలు చేశారు.. ప్రజలు, మండపాల నిర్వాహకులు అందరూ కలిసి శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని. మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలన్నారు. పోలీసులు పేర్కొన్న సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చందానగర్లో కాల్పుల కలకలం

హైదరాబాద్: చందానగర్లో కాల్పుల కలకలం రేగింది. షాప్ తెరిచిన 5 నిమిషాల్లోనే గ్యాంగ్ దోపిడీ చేసింది. ఖజానా జ్యువెల్లరీ దుకాణంలో దుండగులు దోపిడీకి పాల్పడ్డారు. ఎదురుతిరిగిన సిబ్బందిపై కాల్పులు జరిపారు. ఆరుగురు దుండగులు.. రెండు రౌండ్ల కాల్పులు జరిపారు. తుపాకీ కాల్పులతోనే సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. ఈ ఘటనలో డిప్యూటీ మేనేజర్ కాలికి గాయాలయ్యాయి. జహీరాబాద్ వైపు దొంగలు పారిపోయారు. దాంతో పోలీసులు .ఇల్లాల సరిహద్దులను అలర్ట్ చేసారు. పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసారు.

# సాగు అవసరాలకు సమృద్ధిగా యూరియా నిల్వలు

## – జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం

**యూరియా కొరత లేదు రైతులు ఆందోళన చెందవద్దు**

**మోతాదుకు మించి యూరియా వాడవద్దు**

**యూరియా నిల్వల పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా వ్యవసాయ అధికారి**



నానో యూరియా వాడాలని జిల్లా వ్యవసాయ అధికారి ఈ ప్రకటనలో సూచించారు

**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 12(ప్రజాబలం ప్రతినిధి)**సాగు అవసరాలకు సమృద్ధిగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలం ముస్తాబాద్ లో కొంతమంది రాజకీయాల కోసం రైతు లని రెచ్చగొడుతూ ధర్నాలు చేపిస్తున్నారని, జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందవద్దని, ప్రతి రైతుకు అవసరమైన యూరియా అందిస్తామని అన్నారు.ఈ సీజన్ మొత్తానికి 22వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం మేరకు జిల్లాకు ఈ రోజు వరకు 12 వేల 500 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని ఇంకా జిల్లా రైతులకు కావాల్సిన 11 వేల 500 మెట్రిక్ టన్నుల యూరియా విడతల వారీగా అందుబాటు లోకి తీసుకువస్తామని, రైతులెవరు ఆందోళన చెందవద్దని విడతల వారీగా ఈ సీజన్ వరకు అందరికి అందచేస్తామని అన్నారు.రైతులు కూడా అవసరానికి మించి, యూరియా వాడవద్దని, మోతాదుకు మించి యూరియా వాడటం వల్ల, పంటకు, చీడ పీడకు అధికంగా అశిస్తాయని, నేల ఆరోగ్యం క్షీణిస్తుందని అన్నారు.కావున రైతన్నలందరు, యూరియా వాడకన్ని తగ్గించాలని, యూరియా గ్రాన్యూల్స్ కి బదులుగా,

# నాంపల్లి లో బోగస్ ఓట్లను తొలగించాలని అనేక సార్లు ఉన్నతాధికారులను కలిశాను.

## నాంపల్లి కాంగ్రెస్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఫిరోజ్ ఖాన్




డూప్లికేట్ ID లతో కొత్త ఓట్లు సృష్టించారు.

దొంగ ఓట్లు వేస్తున్న ముగ్గురిని కూడా పట్టుకున్నాం.

వారి అసదుద్దీన్ ఒవైసీ మనుషులు గా గుర్తించడం జరిగింది.

ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు.

రెవెన్యూ అధికారులను వంద మందిని ఓటరు జాబితా ప్యూరిఫికేషన్ చేయాలని నియమించారు.

పది రోజుల తర్వాత అధికారులు కనిపించలేదు.

ఐదు ఏళ్ళు కోట్లాడుతే.. పది శాతం ఓట్లు తొలగించారు.. అది కూడా చనిపోయిన వారి పేర్లు మాత్రమే..

హైదరాబాద్ లో %వీ×వీ% చేసే పని.. దేశంలో బీజేపీ చేస్తుంది.

రాహుల్ గాంధీ ఓట్ చోరీ అంశం ఎత్తుకోవడం సంతోషకరం.

ఎన్నికల కమిషన్ కి డిక్లరేషన్ కావాలంటే నేను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా..

అన్ని ఆధారాలు నా దగ్గర ఉన్నాయి... ఇది పెద్ద క్రిమినల్ ఫ్రాడ్.

ఎలక్ట్రోల్ ఫ్రాడ్ ప్రజాస్వామ్యం పై అతి పెద్ద దాడి.

ఎన్నికల సంఘం డిజిటల్ ఓటరు జాబితా పబ్లిక్ లో పెట్టండి..

ఇది పొలిటికల్ ఫైట్ కాదు.. సేవ్ డెమోక్రసీ మాత్రమే.

బీజేపీ కి బీ టీమ్ అసదుద్దీన్ ఓవైసీ

ఓల్డ్ సిటీ నీ చెత్త బుట్ట చేసిన అసదుద్దీన్ ఒవైసీ కి బెస్ట్ పార్లమెంటీరియన్ అవార్డ్ వస్తుంది.

బీజేపీ,MIM ఇద్దరు ఒకే నాణానికి బొమ్మ బొరుసు.

జూబ్లీహిల్స్ లో MIM దమ్ముంటే గెలవాలి.

అసదుద్దీన్ ఓల్డ్ సిటీ కాకుండా సికింద్రాబాద్ లో పోటీ చేసి గెలవమనండి.

దొంగ ఓట్లను మనం పట్టుకోకపోతే రాహుల్ గాంధీ ప్రధాని కావడం కష్టం

హైదరాబాద్ లోనీ ఓట్లు అన్ని దారు సలామ్ లో తయ్యారు అవుతున్నాయి.

నాంపల్లి లో బోగస్ ఓట్లు,రౌడీ ఇజం ప్రత్యర్థులు చేయడంతో 2వేల ఓట్లతో ఓడిపోయాను.

బురఖా వేసుకొని ఓట్లు వేయడం వల్ల మోసం జరుగుతుంది.

బురఖా వేసుకున్న వాళ్ళు నా అక్క చెల్లెలు, నా తల్లులు.. వారంటే గౌరవం ఉంది.

# మర్పల్లిలో బిజెపి నేతల అరెస్ట్




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 12( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా:మర్పల్లి /స్థానిక మండల బిజెపి నాయకులు చలో జూబ్లీహిల్స్ కార్యక్రమానికి బయలుదేరగా పోలీసు అరెస్ట్ చేయడం హీనమైన చర్య అని బిజెపి జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ అన్నారు,రాష్ట్రంలో హిందువుల ఆలయాల పై దాడులు చేయడం విగ్రహాలను ధ్వంసం చేయడం చేసే వారిపైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో నాగయ్య, లక్ష్మణ్, శ్రీధర్ రెడ్డి,మధుకర్,శ్రీకాంత్,గోపాల్,చంద్రశేఖర్ పాల్గొన్నారు.




# చట్ట ప్రకారం గిరిజనుల సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 :** గిరిజనుల సమస్యల శాశ్వత పరిష్కారానికి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని దండేపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో గిరిజనుల సమస్యలపై జిల్లా అటవీ శాఖ అధికారి శివ్ ఆశిష్ సింగ్, డి.సి.పి. ఎ. భాస్కర్, దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్పాండే లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గిరిజనుల సమస్యల శాశ్వత పరిష్కారానికి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్. చట్టం ప్రకారం 2005 కంటే ముందు నుండి పోడు భూములు సాగు చేస్తున్న అర్హులైన గిరిజనులకు పట్టాలు అందించి జీవనాధారం కల్పించడం జరుగుతుందని తెలిపారు. కొంతమంది గిరిజనులు ప్రస్తుత కాలంలో అటవీ భూమిని ఆక్రమించి పోడు వ్యవసాయ సాగు చేస్తూ పట్టాలు అడగడం జరుగుతుందని,షెడ్యూల్డ్ తెగలకు కల్పించిన హక్కుల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ మానిటరింగ్ సిస్టం ద్వారా ప్రతిరోజు పర్యవేక్షించడం జరుగుతుందని, చేపట్టవలసిన చర్యలపై అటవీశాఖ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తుందని తెలిపారు. అర్హులైన గిరిజనులకు అటవీ భూములలో వెదురు సాగు చేసేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని, సాగుకు అవసరమైన మొక్కలు, కూలీల ఖర్చులు ప్రభుత్వం అందించి పంటను విక్రయించుకునేందుకు ఆయా సంస్థలతో ఒప్పందాలు చేయించి గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. పండ్ల మొక్కల పెంపకంపై రైతులకు మెలకువలు అందించి, కూలీల ఖర్చులు, మొక్కలు, సాగునీటిని అందించి పంట దిగుబడిని విక్రయించుకునేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 5 శాతం ఉద్యానవన పంటల సాగు జరుగుతుందని, జిల్లాలోని దేవునిపల్లి గ్రామంలో 150 హెక్టార్ల విస్తీర్ణంలో గిరిజనులతో మల్బరీ సాగు చేయించడం జరుగుతుందని తెలిపారు. మల్బరీ సాగు సంవత్సరం నుండి సంవత్సరన్నర కాలంలో దిగుబడి వస్తుందని, గిరిజనులు సమన్వయంతో ఒక సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని, పంట సాగులో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపామని అన్నారు. పంట ఉత్పత్తి విక్రయించుకునేందుకు గిరిజన కార్పొరేషన్ ద్వారా కనీస మద్దతు ధర నిర్ణయించడం జరుగుతుందని, గిరిజనుల కోసం గోదాం,శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కోటపల్లి,వేమనపల్లిలలో మల్బరీ సాగులో ఉత్పత్తితో పాటు దారం తయారు చేసేందుకు గిరిజన రైతులకు శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో హర్ గర్ తిరంగా బైక్ ర్యాలీ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున వేములవాడ పట్టణ పురవీధుల గుండా బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలకు జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ పాల్గొని బైక్ ను స్వతహాగా నడుపుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఈ సందర్భంలో స్వాతంత్ర సమరయోధులలో మహనీయులైన సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని శుద్ధి చేసి పూల మాలలు వేసి స్మరణ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు రా పెల్లి శ్రీధర్ మాట్లాడుతూ భారతదేశ జాతీయ జెండాను రేపటి నుండి మూడు రోజులపాటు ప్రతి ఒక్కరు ఇంటిపై ఎగరవేసి మన దేశ ఔన్నత్యానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల బలిదానాలతో సిద్ధించిన స్వాతంత్ర భారత దేశంలో మనం జీవనం కొనసాగిస్తున్నాము. ప్రతి ఒక్క భారతీయుడు తమ ఇంటిపై మూడు రంగుల జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి, రేగుల మల్లికార్జున్, సంటి మహేష్, చందనం రవి, కృష్ణ స్వామి, రేగుల శ్రీకాంత్, నేరెళ్ల సాయి, వివేక్, యశ్వంత్, మనీష్, రాజశేఖర్, బిల్లా కృష్ణ, నరసయ్య, ఖడ్గం శీను, లక్ష్మీ రాజ్యం, శేఖర్, రాహుల్, బచ్చు వంశీ, మనోజ్, పిన్నింటి హనుమాన్లు, డాక్టర్ వెంకటేశం, బిజెపి పట్టణ కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెట్లను నాటడం వాటిని సంరక్షించడం మనందరి బాధ్యత

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ నగరం ప్రజాబలం ప్రతినిధి** చెట్లను నాటడం వాటిని సంరక్షించడం మనందరి బాధ్యత అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. 75 వ వన మహోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ నగరం లోని ప్రభుత్వ అందుల పాఠశాల ప్రాంగణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ మరియు ఇతర అధికారులు అనధికారులతో కలిసి ఆయన చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ వందల ఎకరాల్లో అడవి విస్తరించి ఉందన్నారు. అడవులను సంరక్షణ చేస్తేనే వర్షాలు కురిస్తాయని, భూమి సారవంతం అవుతుందన్నారు. నాలుగు ఐదు సంవత్సరాల పాటు ఈ చెట్లను మనం కాపాడితే 100 ఏండ్లు ఆ చెట్లు మన అందరిని కాపాడుతాయని ఆయన చెప్పారు. కేవలం చెట్లను నాటడమే కాదు వాటిని తప్పకుండా సంరక్షించుకోవల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఆయన సూచించారు. అధికారులు ఉద్యోగంలో చేరిన రోజు బదిలీల సందర్భంలో మరియు రిటైర్మెంట్ సందర్భంలో మొక్కలు నాటాలన్నారు. అందుకు సంబంధించిన ఒక రిజిస్టర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, గంజి ఆంజనేయులు, అంజద్, జాజి మొగ్గ నర్సింహులు, ప్రశాంత్, ఖాజా పాషా, అర్షద్ అలి , డిఎఫ్ఓ సత్యనారాయణ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# బి.సి రిజర్వేషన్ల సాధనకై ఈ నెల 31న బి.సి.ల యుద్ధ భేరి

### 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి

### జాతీయ బి.సి సంక్షేమ సంఘం అద్యక్షులు– రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య



హైదరాబాద్ ఆగష్టు 12 వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టి పరిస్థితులలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అద్యక్షులు– రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేసారు. బి.సి రిజర్వేషన్ల సాధనకై ఈ నెల 31న బి.సి.ల యుద్ధ భేరి ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. %వవ% సందర్భంగా బి.సి.ల యుద్ధ భేరి పోస్టర్ ను ఆవిష్కరించారు. పార్టీ పరంగా 42 శాతం టికెట్లు ఇస్తామంటే సరిపోదు. దీని వలన బీసీలకు ఉపయోగమే లేదు. లాభం కలగదు. డబ్బున్న వారి ఎన్నికవుతాడు చట్ట పరంగానే హక్కుగా 42 శాతం ఇవ్వాలని అన్నారు. మంగళవారం కాచిగూడా లో పలు బిసి సంఘాల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ వాదం బలంగా ఉంది. ఇప్పుడు పెంచకపోతే మరి ఎప్పుడు పెరగదు. రిజర్వేషన్ల సమస్య గురించి చర్చించి కార్యాచరణ నిర్ణయించడానికి ఆగష్టు 30న బీసీల యుద్ధటిం మహానిభ రవీంద్రభారతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఈ సభకు రాష్ట్రంలో అన్ని జిల్లాల ముఖ్య నాయకులు, రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొన్నారని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు వదిలిపెట్టేది లేదని స్పష్టం చేసారు.– ముఖ్యమంత్రి దేవంత్ రెడ్డి గాను బీసీ రిజర్వేషన్లు పెంచే విషయంలో మర్షణ వైఖరి అవలంబించకుండా సాధించే మార్గాలు పరిశీలించాలని సూచించారు. అందుకు అఖిలపక్ష సమావేశాలు, బీసీ సంఘాల సమావేశాలు, న్యాయ నిపులలతో, అడ్వకేట్ ల సమావేశాలు జరిపి సమ ఆలోచన చేసి పరిష్కార మార్గాలు సాధించాలని కోరారు. ఇందుకోసం చట్టపరమైన, న్యాయపరమైన మార్గాలు పలకాలని కోరారు. బీసీ సంఘాలు, ప్రజాసంఘాలు చేయవలసిన కార్యక్రమం బీసీ రిజర్వేషన్లు సాధించాలంటే, సానుకూలంగా కేంద్రంలో ఉండి అఖిలపక్షంతో అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడి పరిష్కరించాలి సాదించాలి. కేంద్రంలో ఘర్షణ వైఖరితో ఉండడం, కేంద్ర మంత్రులను విమర్శించడం లాంటి చర్యలతో రిజర్వేషన్లు సాధించడానికి ఎలా సాధ్యం అవుతుంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్ సాధించడానికి మార్గాలు వెతకాలి– ఘర్షణ వైఖరి కాదు. ఎ మాత్రం సరిపోదు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేక సమస్య ఎక్కదారి పట్టించడానికి ప్రయత్నం చేస్తుంది. కేంద్రంపై వ్యతిరేక ప్రచారం మానుకోవాలన్నారు. కేంద్రంపై పెట్టి తప్పించుకొని ప్రయత్నం చేస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరపి అధికారం ఎవరికి యుంది. రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. బీసీ రిజర్వేషన్లు కూడా నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ఎవరు చేసారు. కాంగ్రెస్ చేసింది. అమలు చేసి బాధ్యత కాంగ్రెసు %దీభీూ%పై పెట్టి తప్పిందుకొని ఆలోదన మానుకోవాలి. అన్ని పార్టీల మద్దతు కూడా తీసుకొని 42 శాతం రిజర్వేషన్ సాదించాలని కోరారు. %వవ% సమావేశం లో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ , శ్రావణి, సుదాకర్,చిక్కుడు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆవిర్భావ సభ (టిఎంపిఎస్)



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 12** తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి (టిఎంపిఎస్) ఆవిర్భావ సభను హైదరాబాదులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజరాబాద్ నియోజకవర్గం నుండి బండి మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 4 మండలాల నుండి ముదిరాజ్ కుల బాంధవులను ఆవిర్భావ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బండి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ అందరినీ ఏకతాటిపై తీసుకొొచ్చి ముదిరాజ్ లకు జరుగుతున్న అన్యాయంపై పోరాటం చేయడానికి తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఏర్పాటు అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ .శ్రీకాంత్, ఏ .కుమార్, ఆర్ .నాగయ్య, లక్ష్మయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ సెంటర్లకు ఉచిత విద్యుత్ అందించాలి మంత్రి సీతక్కకు వినతి పత్రం ఇచ్చిన మెట్టుసాయికుమార్

**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**గోషామహల్ నియోజక వర్గంలోని అంగన్ వాడీ సెంటర్లకు ఉచిత విద్యుత్ అందించాలని తెలంగాణా రాష్ట్ర స్త్రీశివు సంక్షేమ మరియు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్కకు వినతి పత్రం అందించిన రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ ఛైర్మెన్ మెట్టు సాయికుమార్. ఈ సందర్భంగా మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ మంత్రి దనసరి సీతక్క సానుకూలంగా స్పందించారని గోషామహల్ నియోజక వర్గం అంగనన వాడీ సెంటర్లకు ఉచిత విద్యుత్ అందించేలా కృషిచేస్తానని తెలిపారు అని అన్నారు.

# గోషామహల్ నియోజకవర్గంలోని ఓటు దొంగలను పట్టుకుంటాం బి.సతీష్‌గౌడ్



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ లోక్‌సభలో ప్రతిపక్షనాయకులు రాహుల్ గాంధీ ఎలక్షన్ కమీషన్ బీజేపీ కలిసి ఓట్ల దొంగతనానికి ఎలా పాల్పడ్డారు అని సాక్షాలతో సహా నిరూపించినారు. ఒక రూంలో నలుగురి కంటే ఎక్కువ ఉండలేని స్థలం ఆ ఒక్క రూంలో 85 ఓటర్లను చేర్పించడం ఆ చుట్టు పక్కల వారిని అడిగితే ఇప్పటి వరకు ఈ ఓటర్లని మేము చుడలేదని సమాధానం చెప్పడం చెప్పుకుంటూపోతే ఇంకా చాలా ఉన్నాయి. ఓటు దొంగలను బయటకు ఈడ్చలని రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు గోషామహల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.సతీష్‌గౌడ్ నేతృత్వంలో గోషామహల్ కాంగ్రెస్ పార్టీ ఒక అడుగు ముందుకేసి ఓటరు దొంగలను పట్టుకునే కార్యాక్రమాన్ని చేపట్టింది. ఈసందర్భంగా

12ఆగష్టు మంగళవారంనాడు గోషామహల్ నియోజకవర్గం గంఫోంద్రి డివిజన్ ఈసమియా బజార్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించి ఓట్ చోర్ ఉద్యమానికి రాహుల్ గాంధీ చేస్తున్న కృషికి అభినందనలు, పూర్తి మద్దతు గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలము తెలుపుతూ మా నియోజకవర్గం ఐన గోషామహల్ నియోజకవర్గం బేగంబజార్ డివిజన్ లో కూడా ఓఖే యింట్లో పదుల సంఖ్యలో వున్న ఓటులను గుర్తించడం జరిగింది అని తెలుపుతూ త్వరలో సమగ్రమైన రిపోర్ట్ ను కేంద్ర ఎన్నికల కమిటీ, రాష్ట్ర ఎన్నికల కమిటీ, మరియు రాహుల్ గాంధీ లోకసభ లో ప్రతిపక్ష నాయకులకు ఢిల్లీ వెళ్లి అందించి బేగంబజార్ డివిజన్ లో వున్న దొంగ ఓట్లు ఏరివోతకు అలుపుఎరుగని పోరాటం చేస్తాం అని తెలిపారు ఈ సమావేశం లో బద్దం సతీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నిర్మల్ కుమార్ యాదవ్ ఏఐసీసీ ఓబీసీ జాయింట్ కన్వినర్,డాక్టర్ శ్రీనివాస్ వంజారి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇఫతేఖర్ ఖైరతాబాద్ సేవాదళ్ ప్రెసిడెంట్,నరేందర్ గంఫోంద్రి డివిజన్ ప్రెసిడెంట్, చేతన్ కుమార్ యూత్ కాంగ్రెస్ జెనరల్ సెక్రటరీ, శివ సేవాదళ్ గంఫోంద్రి ప్రెసిడెంట్, రాధా కృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆవిర్భావ వేడుకలు

### దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

### మాజీ జిల్లా సహాయ కార్యదర్శి మాదరపు రత్నాకర్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 12**జమ్మికుంట పట్టణ కేంద్రంలో అ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) మండల సమితి ఆధ్వర్యంలో విద్యార్థి సంఘం ఆవిర్భావ దినోత్సవం ఈ కార్యక్రమానికి (ఏఐఎస్ఎఫ్) మాజీ జిల్లా నాయకులు మందారపూ రత్నాకర్ హాజరై శ్వేత–అరుణ పతాకాన్ని అవిష్క రించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ భారత దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం అని ఏఐఎస్ఎఫ్ భారత దేశంలో ఘనమైన పోరాట చరిత్ర ఉందని, స్వాతంత్ర్యం రాకపూర్వమే దేశం లోనే మొట్ట మొదటి విద్యార్థి సంఘంగా ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్ రాజ్ గుర్, సుఖ్వీస్, నివాడ్ ల ఇంకా ఎందరో వీరుల త్యాగాలతో వాసు ప్రేమ్ నారాయణ నాయకత్వన 1936 ఆగస్టు 12న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని ఆయన అన్నారు. ఏఐఎస్ఎఫ్ పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన సంఘం శాస్త్రీయ విద్యావిధానం ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చదువు–పోరాడు నినాదంతో, తెలంగాణ సాయుధ పోరాటంలో, తెలంగాణ మలిదశ ఉద్యమంలో, హాస్టల్ సమస్యలపై విద్యా వ్యతిరేక విధానాలు. అవలంభిస్తున్న పాలకులపై సమరశీల పోరాటాలు, ఉద్యములు చేసిన ఎకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అభివర్ణించారు. అదేవిధంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవేడుకలలో పాల్గొనడం చాలా అనందగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునురి విష్ణు, నాయకులు రాకేష్, సురేందర్ రఘు, రామల్, రాజ్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com